జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 13 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com






## దేశ, విదేశీ పెట్టుబడిదారులతో

# విశాఖ కిటకిట

రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం

నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు మకాం

14, 15 తేదీల్లో సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు

పెట్టుబడిదారులతో భేటీ కానున్న సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు

సదస్సును ప్రారంభించనున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సి.ఐ.ఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్–2025' కోసం విశాఖ సన్నద్ధం అయ్యింది. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖపట్నంను భారత తూర్పు తీరంలో - మిగతా3లో



## శివసేన, ఎన్‌సీపీ పార్టీలు ఎవరివో తేల్చనున్న 'సుప్రీం'!

- తుది విచారణకు ముహూర్తం ఫిక్స్..!
- రెండు పార్టీల మధ్య ఎన్నికల గుర్తుల మధ్య వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే.
- రెండు కేసుల్లోని అంశాలను గుర్తించి.. రెండు కేసులను కలిపి విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది

## ప్రతి పేదవాడికీ

# సొంతిల్లు నిర్మిస్తాం

2029లోగా ఆ కల నెరవేరుస్తాం


ఇల్లు లేని పేదల గుర్తింపు ప్రక్రియ డిసెంబర్ 1వ తేదీ నాటికి పూర్తి

వచ్చే ఉగాది రోజున 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం

ఇళ్ల నిర్మాణం నిమిత్తం ముస్లింలకు అదనంగా రూ. 50 వేలు

రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం

అన్నమయ్య జిల్లా, దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు



రాయచోటి

రాష్ట్రంలో పేదలు సొంతిల్లు లేనివారంటూ ఎవరూ ఉండకూడదని.. ఆ కల 2029 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన సామూహిక గహ ప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్ గా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఇంటి తాళాలు అందజేశారు. సొంత స్థలాలున్న పలువురికి ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. - మిగతా3లో



## యుద్ధ ప్రాతిపదికన పనులు

# చేయాల్సిందే

- మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో పరిశీలించారు.
- ఫీడర్ కెనాల్ గండి పూడిక పనులు, టన్నెల్స్‌లో డీవాటరింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశాలు
- లక్ష్యం మేరకు వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా చంద్రబాబు ఆదేశాలతో నిరంతరం పర్యవేక్షణ చేస్తా

ప్రకాశం

వెలిగొండ ప్రాజెక్టు పనులను మంత్రి నిమ్మల రామానాయుడు ఈరోజ (బుధవారం) పరిశీలించారు. వారం రోజుల వ్యవధిలోనే రెండోసారి ప్రాజెక్టును మంత్రి పరిశీలించారు. మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో పరిశీలించారు. ఇటీవల ఫీడర్ కెనాల్ గండి పూడిక పనులు, టన్నెల్స్‌లో డీవాటరింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని - మిగతా3లో



## 26/11 నుంచి 10/11 పేలుళ్ల వరకూ మసూద్ అజార్ కీలక పాత్ర

- భారత్‌లో పలు ఉగ్రదాడులతో ప్రమేయం ఉన్న అజార్‌ను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించింది
- ఐఎస్ఐ నిధులతో ఉగ్రవాదాన్ని నడిపిస్తున్న అజార్‌కు 26/11 ముంబై దాడుల నుంచి తాజాగా ఢిల్లీ బ్లాస్ట్ వరకూ ప్రమేయం ఉందని నిఘా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి.

## ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ...

# మన ఆత్మలను కదిలించలేదు

- ఢిల్లీ పేలుడుపై ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యలు
- ఢిల్లీ కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన
- ఉగ్రవాదం మన స్థైర్యాన్ని దెబ్బతీయలేదని వ్యాఖ్య
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి



# స్వామియే శరణం అయ్యప్ప







- వైభోపవేతంగా అయ్యప్ప స్వామి 18వ పడిపూజ మహోత్సవం
- అధిక సంఖ్యలో పాల్గొన్న స్వాములు
- అయ్యప్ప శరణు ఘోష తో మారు మ్రోగిన ప్రాంగణం
- అయ్యప్ప భక్తి గీతాలను ఆలపించిన స్వాములు

**పొందూరు,ప్రజాజ్యోతి న్యూస్** :పిలిస్తే పలికే కలియుగ వరదుడు...శ్రీ ధర్మ శాస్త్ర.. హర హర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని పొందూరు మండల కేంద్రంలో నాయుడు వీధిలో వైభోపవేతంగా నిర్వహించారు. అనకాపల్లి శివ కుమార్ గురుస్వామి తన స్వగృహం వద్ద అయ్యప్ప స్వామి 18వ పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.అయ్యప్ప స్వామి మండపాన్ని అత్యంత సుందరంగా వివిధ పుష్పాలతో అలంకరించారు. పురోహితులు కూన పులి రామకృష్ణ శర్మ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు, నెయ్యాభిషేకం, పలు రకాల పండ్ల రసాలు, పుష్పాభిషేకాలతో పాటు పదునెట్టాంబడి కార్యక్రమం నిర్వహించారు. పురోహితుల వేద మంత్రోర్చనలతో అయ్యప్పస్వామి శివ కుమార్ గురుస్వామి ప్రత్యేక పూజలు చేశారు . పడిపూజకు అయ్యప్ప స్వాములు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామియే శరణం అయ్యప్ప,స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణతో ఆ ప్రాంగణం అంతా మారు మ్రోగింది. స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు. 18 మెట్లను పూలతో అలంకరించి ,కర్పూర దీపాలు వెలిగించి పడి పూజ చేశారు. ఈ సందర్భంగా పురోహితులు రామకృష్ణ స్వామి మాట్లాడుతూ అయ్యప్ప మహా పడిపూజ చేయడం పూర్వజన్మ సుకృతమని ఎన్నో ఆటంకాలను తొలగించి సర్వ శుభాలను పొందడానికి మార్గాన్ని సుగమం చేస్తుందని అన్నారు. మహా దేవుని పుత్రుడైన హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలంటే అత్యంత భక్తశ్రద్ధలతో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు, గురు స్వాములు, కన్నె స్వాములు , కత్తి స్వాములు , గంట స్వాములు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని అందరూ సేవించారు. వీటితోపాటు మధ్యాహ్న సమయాన తన ఇంటి వద్ద స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మేన్ కూన రవికుమార్ సతీమణి కూన ప్రమీల , ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ,మాజీ సర్పంచ్ ,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, అనకాపల్లి శ్రీనివాస రావు ,వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి,మాజీ ఎ.ఎం.సి చైర్మేన్ బాడాన సునీల్ , టిడిపి నాయకులు మొకర సత్యన్నారాయణ ( ఎం.ఎస్. ఎన్), రాంబిల్లి నాగరాజు ,అధిక సంఖ్యలో గురు స్వాములు , కత్తి స్వాములు , కన్నె స్వాములు , నాన్ అయ్యప్పలు,శివ కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఘన స్వాగతం పలికిన అన్నమయ్య జిల్లాఎస్పీ



**రాయచోటి, నవంబర్ 12** ప్రజా జ్యోతి గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు బుధవారం అన్నమయ్య జిల్లాలోని చిన్నమండెం ప్రాంతంలో పర్యటించారు. ముఖ్యమంత్రి గారి పర్యటనకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసింది.గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక హెలికాప్టర్‌లో చిన్నమండెం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు.ముఖ్యమంత్రి గారికి జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్, గారు సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు ముఖ్యమంత్రి గారికి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

## పల్లె నిద్రతో ప్రజలకు మరింత భరోసా

**- దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్**



**దువ్వూరు, నవంబర్ 12 ( ప్రజా జ్యోతి న్యూస్ )** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు దువ్వూరు మండలం పరిధిలోని భీమునిపాడు గ్రామంలో దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబరు మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబరు నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళ వద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లలపై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని, సిబిఐ లేదా ఎన్ఫోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి, అమాయకుల నుండి డబ్బులను కొల్లగొడుతున్నారన్నారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోన్ కాల్ వస్తే సమాచారాన్ని డయల్ 112 లేదా 1930కు అందించాలన్నారు.పిల్లలను బాగా చదివించుకోవాలని, ఉత్తమ మార్గంలో నడిపి, ఉన్నత స్థానాలకు చేరుకొనే విధంగా చూడాలన్నారు. చదువుకొనే సమయంలో మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు అలవాటుపడకుండా ఒక కంట కనిపెట్టాలన్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు

- వచ్చే ఉగాది రోజున 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం
- ఇల్లు లేని పేదల గుర్తింపు ప్రక్రియ డిసెంబర్ 1వ తేదీ నాటికి పూర్తి
- ఇళ్ల నిర్మాణం నిమిత్తం ముస్లింలకు అదనంగా రూ. 50 వేలు
- గత పాలకులు ఇళ్లను రద్దు చేశారు బిల్లులు పెండింగ్ పెట్టారు
- కులాన్ని, మతాన్ని, ప్రాంతాన్ని కాదు మంచిని చూడండి
- అన్నమయ్య జిల్లా, దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం
- దేవగుడిపల్లిలో లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి





**రాయచోటి, నవంబర్ 12 ప్రజా జ్యోతి** 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్ గా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఇంటి తాళాలు అందజేశారు. సొంత స్థలాలున్న పలువురికి ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ."మంగళవారం నాడు కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించాం. ఆ మరుసటి రోజే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఆనందంగా ఉంది. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ఇల్లంటే కేవలం నాలుగు గోడలు కాదు ఒక కుటుంబానికి గౌరవం, సంతోషం, భద్రత, భరోసా. 1984లో ఎన్టీఆర్ దేశంలోనే మొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించడంతో అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశాం. పీఎంఏవై బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ కింద 6,866 ఇళ్లు మొత్తం కలిపి 3,00,192 ఇళ్లు నిర్మించాం."అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను కూల్చేసింది

'2014-2019 మధ్య రూ.16 వేల కోట్ల వ్యయంతో 8 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను చిదిమేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేయడమే కాకుండా... 2.73 లక్షల మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన రూ.900 కోట్లు బకాయిలు పెట్టింది. ఆ బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు గృహ నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారు. నివాస యోగ్యం కాని చోట్ల పేదలకు స్థలాలు ఇచ్చారు... ఇళ్లు నిర్మించకుండా వదిలేశారు. ఇళ్ల స్థలాల స్కీం పేరుతో స్కాం చేశారు. చదును చేసే పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చివరకు ఇసుకలోనూ కోట్లు దోచుకున్నారు. ఐదేళ్లలో కేంద్రం డబ్బులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇది పేదల ప్రభుత్వం. పేదలకు న్యాయం చేయడం కోసం అనునిత్యం పని చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే డబ్బే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తోంది. పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. దీనికి అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000, పీవీటీజీలకు రూ.1,00,000 చొప్పున ఇస్తున్నాం. ఇకపై ముస్లింలకు కూడా రూ. 50 వేలు అదనంగా అందజేస్తాం. దాదాపు 6 లక్షల మంది ఇళ్లు కట్టుకునే స్థోమత లేక నిలిపేశారు. వీటిని పూర్తి చేసేందుకు మేం సహకరిస్తాం. ఈ నిర్ణయంతో 3.73 లక్షల మంది బీసీలకు, 1.57 ఎస్సీలకు, 46 వేల మంది ఎస్టీలకు, 22 వేల మంది గిరిజనులకు మేలు జరుగుతుంది. ఈ అదనపు సాయం వల్ల ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల ఖర్చవుతుంది. ఇంటి నిర్మాణాలు చేపట్టడంతోపాటు... తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, గ్యాస్ కనెక్షన్, సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం."అని ముఖ్యమంత్రి తెలిపారు.

### అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం

"సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యం. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలి. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తాం. రూ. 50 వేల కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్న పొదుపు మహిళలు సకాలంలో చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటిపైనే కరెంటు తయారు చేసుకునేలా సోలార్ ఏర్పాట్లు చేస్తాం. ఒకప్పుడు పొలంలో పంటలు పండేవి. ఇప్పుడు కరెంటు ఉత్పత్తి చేసే పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వం తాగునీటి పథకాలను కూడా నిర్వీర్యం చేసింది. జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు ఇవ్వాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం పులివెందులకు కూడా నీరివ్వలేదు. త్వరలో పులివెందులకూ తాగునీరు అందిస్తాం. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మహిళలకు దీపం పథకం కింద ఉచితగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అర్హులకు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. రైతులకు మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించేలా అన్నదాత సుఖీభవ పథకాన్నీ అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయులుగా భర్తీ చేశాం. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగం, పెట్టుబడులు అనే మాట వినపడలేదు. నాడు పారిశ్రామికవేత్తలు పారిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల కాలంలో రూ. 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలను కుదుర్చుకున్నాం. విశాఖ సీఐఐ సదస్సులో మరో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంటాం. 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన హామీకి కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేకపోయారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.500 కోట్లు విడుదల చేసి రోడ్లన్నీ మరమ్మతులు చేస్తున్నాం. ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలి. కులం, మతం, ప్రాంతం అని చూడకుండా... మంచి చేసే వారిని ఆశీర్వదించాలి."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నదుల అనుసంధానంతో కరువుకు చెక్"నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. గంగా-కావేరి అనుసంధానం జరిగితే దేశంలో కరువు అనే మాట వినపడదు. సాగునీటి ప్రాజెక్టులను నేను ఎన్నడూ నిర్లక్ష్యం చేయలేదు. కరువు రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో తాగు, సాగు నీటి కొరత లేకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నాం. వెనిగల్లు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. మరో రూ.22 కోట్లు ఇస్తే మరిన్ని చెరువులకు నీరు అందే అవకాశం ఉండటంతో వెంటనే మంజూరు చేస్తున్నాం. వచ్చే ఏడాదికి శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తి చేస్తాం. ఇక్కడ నుంచి చిత్తూరుకు హంద్రీనీవా నీరు మళ్లిస్తాం. అలాగే మొదటి ఫేజ్ లో నల్లమల సాగర్ ద్వారా వెలుగొండకు నీళ్లు తెస్తాం. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళు తున్నాం. 2029 నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నాం."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారధి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల్ని రక్షించాలి...చదివించాలి

**బేటీ బచావో,బేటీ పడావో కార్యక్రమంలో - సీడీపీవో ముంతాజ్ బేగం**



**దువ్వూరు,నవంబర్ 12 ( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు మండల పరిధిలోని ఏకోపల్లె గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నందు బుధవారం భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా సీడీపీవో ముంతాజ్ బేగం మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం నేరమని, ఆడపిల్లల తల్లిదండ్రులు ప్రోత్సహించకూడదని తెలిపారు. ఆడపిల్లలపై లైంగిక దాడులు జరిపితే తీసుకునే కఠినమైన చర్యల గురించి హాజరైన వారికి అవగాహన కలిగించారు. ప్రతి ఆడ పిల్ల చదవాలి. వారిని అందరం రక్షించాలి అప్పుడే సమాజం ఉన్నతంగా ఉంటుందని తహసీల్దార్ పేర్కొన్నారు. శిశులింగ నిష్పత్తి పెంచేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. భ్రూణహత్యలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో మహిళ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని ఎంపీడీఓ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ట్రైని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి,సెక్టార్ సూపర్ వైజర్స్ వరలక్ష్మి,కళావతి,సౌజన్య మరియు అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు, పిల్లలు,గర్భవతులు పాల్గొన్నారు.

# కడప కమిషనర్ 29వ డివిజన్‌లో పర్యటన

కడప ప్రజాజ్యోతి నవంబర్ 12 కడప నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ ఎన్. మనోజ్ రెడ్డి ఈరోజు ఉదయం 29వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కైలాష్ ప్రెస్ నుండి స్ట్రీట్ వరకు, అలాగే పరిసర కమర్షియల్ ఏరియాను సమగ్రంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా కమిషనర్ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు మరియు ఒక కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని గమనించారు. ఈ సందర్భంగా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు, అధికారులతో చర్చించి ఆ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అలాగే సానిటేషన్ విభాగ అధికారులకు అక్కడ పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# ప్రజావైద్యంపై కూటమి కుట్ర

**రాయచోటిలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమర నాదం...**
**బాబు మెడి'కిల్'పై వైయస్ఆర్సీపీ శ్రేణులు ఉక్కు పిడికిలి..**
**పేదల కలల వైద్య విద్యను పీపీపీ పేరుతో బినామీలకు దోచిపెట్టె కూటమి ప్రభుత్వంపై వెల్లువెత్తిన నిరసనలు..**
**పేదలపై పగబట్టి.. ప్రజావైద్యంపై కక్ష్యకట్టిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీత...రాయచోటిలో రగిలిన నిరసన జ్వాలలు..**
**కదం తొక్కిన యువత.. వైఎస్ఆర్ సీపీ శ్రేణులు..**
**చంద్రబాబు హయాంలో ఒక్క మెడికల్ కళాశాల లేదు..ఒక్క మెడికల్ సీటు పెంచలేదు..**
**పోలీసు వారి నిబంధనలను పాటిస్తూ.. స్వచ్ఛందంగా మద్దతు పలికిన విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు...**
**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై నిరసన కార్యక్రమం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటిలో భారీ సక్సెస్**

**రాయచోటి నవంబర్ 12 ప్రజా జ్యోతి** వైద్య విద్యను అభ్యసించి, స్టెతస్కోప్ పట్టిప్రజలకు వైద్య సేవలు అందించాలనుకుంటున్న పేద విద్యార్థుల స్వప్నాన్ని చిదిమివేసేందుకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి తీసుకున్న నిర్ణయంపై రాయచోటిలో పెద్ద నిరసన వెల్లువెత్తింది.వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమం సక్సెస్ అయ్యింది. పోలీసువారి నిబంధనలును పాటించి స్వచ్ఛంధంగా ప్రజలు పెద్దఎత్తున రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీ లోని వైఎస్ఆర్ సిపి కార్యాలయానికి పెద్దఎత్తున చేరుకున్నారు. పోలీసు నిబంధనల మేరకు కొంతదూరం శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. వైద్య విద్యను అమ్మకానికి పెట్టొద్దు పేదల హక్కులపై కత్తి వేయొద్దు! అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు, వైద్య విద్యార్థులు, మేధావులు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు ఒకే స్వరంతో నినాదాలు చేశారు.

**జగన్ హయాంలో ప్రజావైద్యానికి బలమైన పునాది**

ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాలమాజీ సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో రాష్ట్ర వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రతి జిల్లాలోనూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి నాంది పలికారు.వాటిలో 7 కళాశాలలు పూర్తిగా సిద్ధమై, 5లో ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభ మయ్యాయి, మిగిలినవి వేగంగా నిర్మాణ దశల్లో ఉన్నాయి.జగన్ హయాంలోనే 2550 కొత్త మెడికల్ సీట్లు సృష్టించి పేదమధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తెచ్చారు. ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ప్రతి పేద కుటుంబానికి వైద్య భరోసా అన్న నినాదం ఆచరణలోకి



తెచ్చిన ప్రభుత్వం జగనన్నదే.

**చంద్రబాబు ప్రభుత్వ 'పీపీపీ' కబంధ హస్తం ప్రజా ఆస్తులపై దాడి!**

పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ చేతుల్లోకి అందించా లన్న కూటమి ప్రభుత్వ ప్రయత్నాలు తీవ్ర వ్యతిరేకతకు గురవుతున్నాయి.దేశంలో ఎక్కడా మెడికల్ విద్యపై పీపీపీ మోడల్ లేదు ఇది ఆంధ్రప్రదేశ్ పేదలపై నిర్వహిస్తున్న దాడి!" అని వైఎస్ఆర్ సీపీ నేతలు మండిపడ్డారు.చంద్రబాబు హయాంలో ఒక్క మెడికల్ కళాశాలకూ నాంది పలకకపోగా, ఒక్క మెడికల్ సీటు కూడా పెంచలేదని గుర్తు చేశారు.ఇప్పుడు నిధుల కొరత" అంటూ ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరించడం పేదల కలలపై నీళ్ళు చల్లడమే అని ఘాటుగా విరుచుకుపడ్డారు.

**రాయచోటిలో ఉధృత నిరసన ర్యాలీ ప్రజల ఊపిరి ప్రభుత్వానికి హెచ్చరిక!**

వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపుమేరకు అన్నమయ్య జిల్లాలోని రాయచోటులో నిరసన ర్యాలీ జరిగింది.పోలీసు ఆంక్షల మధ్య భారీగా విద్యార్థులు, తల్లిదండ్రులు, మహిళలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు , కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ రాయచోటు పట్టణమంతా మార్మోగింది. మార్మోగిన నినాదాలు.. వైద్య విద్య అమ్మకానికి కాదు ప్రజల హక్కు ఇది!", "పీపీపీ మోడల్ రద్దు చేయాలి!", "ప్రజా వైద్యంపై కుట్రను తిప్పికొడదాం!" అంటూ గళం ఎత్తారు.

**వైద్యం సేవ వ్యాపారం కాదు!**

వైద్య విద్యను మల్టీనేషనల్ కంపెనీలకు అప్పగించడం ప్రజా సేవను లాభాల వ్యాపారంగా మార్చే ప్రమాదకర చర్య అని వైఎస్ఆర్ సీపీ నేతలు హెచ్చరించారు. ప్రభుత్వ వైద్య విద్యను కాపాడటం పేదల పక్షాన నిలబడటం ఇదే ప్రజల పోరాటం!" అని స్పష్టం చేశారు.

**ప్రజావైద్య పరిరక్షణ కోసం పోరాటం ఆగదు**

ప్రభుత్వ వైద్య విద్యను చిదిమివేయాలన్న కుట్రను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని వైఎస్ఆర్ సీపీ స్పష్టం చేసింది.రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు మరింత ఉధృతం చేయనున్నట్టు పార్టీ నేతలు తెలిపారు. ప్రజావైద్యమే ప్రజల ప్రాణాధారం దాన్ని కాపాడటం ప్రజాస్వామ్య బాధ్యత




అని స్పష్టం చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా కొనసాగుచున్న రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ పిలుపుమేరకు రాయచోటిలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలోరచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది ఇప్పటికే నియోజక వర్గంలోని 6 మండలాలలో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

**ఆర్ డి ఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పణ...**

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరుతూ ఆర్ డి ఓ కార్యాలయ ఏ ఓ తులసమ్మకు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవనాథరెడ్డి,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్, కో ఆప్షన్ సయ్యద్ అమీర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సిపి మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష,జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ,గాలివీడు మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, సంబేపల్లె మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి, యువజన విభాగపు రాష్ట్ర కార్యదర్శి గొర్ల అనిరుధ్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, ట్రైకార్ మాజీ చైర్మన్ గుండా సురేంద్ర , రాయచోటి జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, ఏపీఐఐసి మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, చిన్నమండెం మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, బాబురెడ్డి ,ముసల్ రెడ్డి, చుక్కా అంజనప్ప,రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, వైస్ ఎంపిపి బాబు,యూత్ సూరం వెంకట సుబ్బారెడ్డి,వైఎస్ఆర్ సీపీ విద్యార్థి జిల్లా అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్, పెద్ద ఎత్తున వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా ప్రజలు, యువకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పేదల ఆస్థి.. వాటిని పిపిపి విధానంలోకి తీసుకురావడం అన్యాయం

**ప్రజల ఆరోగ్యంపై వ్యాపారం చేయొద్దు**
**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించాలి**
**ప్రజా నిరసనలును చూసైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి**
**మీడియా సమావేశంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్**
**స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటి నవంబర్ 12 ప్రజా జ్యోతి** వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకొచ్చిన దాఖలాలు లేవన్నారు. అటువంటిది గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే 5 కళాశాలల్లో అడ్మిషన్లు ప్రారంభించడం జరిగింద న్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను పూర్తి చేస్తే.. మాజీ సీఎం జగనకు మంచి పేరు వస్తుందనే దురుద్దేశ్యంతో ప్రైవేటుకు కట్టబెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల్లో సౌకర్యాలు కల్పించలేమని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దుర్మార్గమని విమర్శించారు. కూటమి ప్రభుత్వ హయాంలో విద్యార్థులు, యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. నిరుద్యోగ భృతి ఎప్పుడి స్తారనే స్పష్టత లేదన్నారు వైద్య విద్య అభ్యసించాలన్న కలపై బాటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసే కుట్రలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు అన్యాయం చేస్తే వైఎస్సార్ సీపీ తరపున పోరాటాలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల మెడికల్ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలతో ప్రజలకు మేలు జరగాలి...**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలు ప్రజలకు మేలు జరిగేలా ఉండాలన్నారు. రాయచోటి ప్రాంతానికి మంచిపనులు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

**అమరావతితో పాటు రాయలసీమను అభివృద్ధి చేయాలి...**

గండికోట-కాలేటి వాగు ప్రాజెక్ట్ పనులను జగన్ హయాంలో యాభై శాతం మేర పూర్తి చేయగలిగామన్నారు.ఈ పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతసేపూ అమరావతి నిర్మాణం అంటారే కానీ, రాయలసీమ అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

**శాంతియుత కార్యక్రమం ప్రజల స్వచ్ఛంద స్పందన..**

కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




చిన్నమండెం మండలపర్యటన ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి 50 మందికి మించి రాకూడదని పోలీసు అధికారులు తెలిపడంతో తాము సహకరిస్తామని చెప్పామని, వారి నిబంధనల మేరకు నడుచు కున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడంపై ప్రజలలో ఎంత వ్యతిరేకత వుందో అర్థమవుతోందన్నారు. ఈ ప్రజా నిరసనలును చూసైనా ప్రభుత్వానికి కనువిప్పు కలిగి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు మంచిగా సేవలు అందిస్తుంటే వాటి పేరును చంద్రబాబు మార్చాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాయచోటిలో శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## గాలివీడు లో జయరామయ్య ఆధ్వర్యంలో ఇంటింటి లార్వా సర్వే

**గాలివీడు నవంబర్ 12 ప్రజా జ్యోతి** గాలివీడు మండలంలోని గాలివీడులు 01 సచివాలయం పెద్దూరు గ్రామములో సబ్ యూనిట్ జి. జయరామయ్య ఆధ్వర్యంలో ఇంటింటి లార్వా సర్వే నిర్వహించడం జరిగినది. జ్వరాలు వస్తున్నాయని ముందస్తుజాగ్రత్తగా శానిటేషన్ మరియు లార్వా సర్వేలు నిర్వహించడమైనది పెద్దూరు టెంపుల్ కు సంబంధించినటువంటి రస్తా జాగాలో. ప్లాస్టిక్ చిత్తు కవర్లు తడి చెత్తను పొడి చెత్తను అక్కడ వేయడం జరుగుతూ ఉంది. అక్కడ తడి చెత్తను పొడి చెత్తను తొలగించడం జరిగినది బ్లీచింగ్ పౌడర్ మరియు అబైట్ మందును పిచికారి చేయడం జరిగినది. గృహ సందర్శనార్థం ఇంటి లోపల బయట తొట్టెలు డ్రమ్ములు ప్లాస్టిక్ వస్తువులు టైర్లు పాత రోడ్లను పరిశీలించి ఆబైట్ మందును పిచికారి చేయడం జరిగినది. గృహముల లోపల ( ఇండోర్ స్ప్రే) స్ప్రేయింగ్ రాజకుమార్ ద్వారా మందును




పిచికారి చేయించడం జరిగినది. ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే గురించి చెప్పడం జరిగినది గ్రూపు సమావేశాలు ఏర్పాటు చేసి ఆరోగ్య సూత్రాలు చెప్పడం




జరిగింది ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సురేంద్ర రెడ్డి జి.మల్లికార్జున ఆర్. సి.సిద్ధమ్మ ఆరోగ్య కార్యకర్తలు పరమేశ్వరి సుల్తాన్ బి సుప్రజ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి నవంబర్ 12 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండం మండలం దేవగుడిపల్లె గ్రామంలో పీఎంఈవై ఎన్టీఆర్ గృహప్రవేశాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు చిన్నమండం దగ్గర హెలీప్యాడ్ కు చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికిలి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికిన, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు గారు.

## దేవగుడిపల్లెలో పేదల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**రాయచోటి నవంబర్ 12 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా, రాయచోటి నియోజకవర్గం, దేవగుడిపల్లెలో పేదల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. ముందుగా లబ్ధిదారు హేమలత కుటుంబంతో కలిసి గృహ ప్రవేశం చేశారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గృహ ప్రవేశం సందర్భంగా హేమలత, ఆమె భర్త ఈశ్వర్‌కు ముఖ్యమంత్రి నూతన వస్త్రాలు బహుకరించారు. మరో లబ్ధిదారు షేక్ ముంతాజ్ బేగం నివాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. గృహప్రవేశ అనంతరం నమాజ్‌లో పాల్గొన్నారు. ముంతాజ్ బేగం కుటుంబ సభ్యులకు కూడా సీఎం నూతన వస్త్రాలు అందించారు. ఆ కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. జీవనోపాధి కోసం అబ్రాడ్ వెళ్లిన ముంతాజ్ భర్త మహమ్మద్ షరీఫ్ వీడియో కాల్ ద్వారా ముఖ్యమంత్రితో మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన మహిళలు సీఎంను చూసేందుకు రాగా వారిని ఆప్యాయంగా పలకరించారు.

## కిడ్నీ రాకెట్ వ్యవహారంతో మదనపల్లి గ్లోబల్ ఆస్పత్రి తాత్కాలికంగా మూసివేత



**మదనపల్లె నవంబర్ 12 ప్రజా జ్యోతి** కిడ్నీ రాకెట్ వ్యవహారంతో మదనపల్లి గ్లోబల్ ఆస్పత్రి తాత్కాలికంగా మూసివేతఇప్పటికే ఈ విషయంపై మదనపల్లి 2వ పట్టణ సిఐ రాజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ రమేష్ బాబు, అన్నమయ్య జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషనల్ మీడియా అధికారి దేవసిరోమణి, డాక్టర్ శ్రీధర్ బాబు,104 ఓఈ ప్రవీణ్ , డిప్యూటీ హెచ్ఈఓ రాజగోపాల్, ప్రాథమిక విచారణలో భాగంగా మదనపల్లి అపోలో డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం గ్లోబల్ హాస్పిటల్ లో తనిఖీ చేసి ప్రాథమిక విచారణ ముగించారు. అనంతరం విచారణ అధికారులు మీడియాతో మాట్లాడుతూ ఘటనపై క్షుణ్ణంగా విచారించడం జరిగిందని, నివేదికను పై స్థాయి అధికారులకు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్లు మీడియాతో చెప్పుకొచ్చారు.ఆస్పత్రిని సీజ్ చెయ్యాలని అనుకున్నప్పటికీ పోలీసుల విచారణకు ఇబ్బంది అవుతుందని తాత్కాలికంగా మూసివేసినట్లు తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కి సాదర వీడ్కోలు



**చిన్నమండెం, నవంబర్ 12 ప్రజా జ్యోతి** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఒక్క రోజు పర్యటనలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం,దేవగుడిపల్లి లో మన ఇల్లు-మన గౌరవం, పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమాల ను విజయవంతంగా ముగించుకొని చిన్నమండెం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి కడప విమానాశ్రయానికి సాయంత్రం 5.15 గం.లకు బయలు దేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్డీవో శ్రీనివాస్,కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్,రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ అభిమానులు, తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికారు.

# సీనియర్ పాత్రికేయులు కొట్టి రామంకు పోడూరు ప్రెస్ క్లబ్ పరామర్శ రూ. ఏడు వేలు ఆర్థికసాయం అందజేత



**పాలకొల్లు. ప్రజాజ్యోతి నవంబర్ .12 :** పోడూరు మండలం వేడంగి కి చెందిన సీనియర్ పాత్రికేయులు కొట్టి రామం ఇటీవల ప్రమాదం బారినపడి చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం పోడూరు మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం రామం ను పరామర్శించింది. ప్రెస్ క్లబ్ తరపున ఆయనకు ఏడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కొట్టి రామం కొద్దిరోజుల కిందట వేడంగి గ్రామం లో తన ఇంటి ప్రహరీ గోడ గేట్ వద్ద ప్రమాదవశాత్తు కింద పడిపోయారు. దీంతో ఆయన తలకు తీవ్రగాయం అయ్యి రక్తస్రావం కావటంతో కుటుంబసభ్యులు, గ్రామస్తులు ఆయనను చికిత్స నిమిత్తం హుటాహుటీన పాలకొల్లులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం అక్కడ వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం రామం ను విజయవాడ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకున్న అనంతరం నాలుగు రోజుల కిందట ఆయన స్వగ్రామానికి విచ్చేశారు. పోడూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మానుకొండ అంజిబాబు, గౌరవ అధ్యక్షులు బి చిట్టిబాబు, సీనియర్ పాత్రికేయులు కుడిపూడి నరసింహారావు, కాకర వెంకటేశ్వరరావు, పి వసంత్ , టి శేఖర్, జి.విజయకుమార్ లు రామం ను ఆయన నివాసంలో కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్న రామం అత్యంత త్వరగా పూర్తి స్థాయిలో కోలుకుని సీనియర్ పాత్రికేయునిగా వార్తల సేకరణలో మరింత చురుగ్గా సేవలు అందించాలని పోడూరు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు అంతా ఆకాంక్షించారు. తాను ప్రమాదానికి గురైన తర్వాత సకాలంలో ఆసుపత్రిలో చేర్పించడంలో అత్యవసరంగా స్పందించిన స్నేహితులకు , నాయకులకు తోబుట్టువులకు బంధువులకు గ్రామస్తులకు, తన క్షేమ సమాచారం నిత్యం తెలుసుకుంటూ బాసటగా నిలిచిన పోడూరు ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ప్రాణాపాయ స్థితి నుంచి తాను కోలుకునేలా ఎంతో మంచి చికిత్స అందచేసిన విజయవాడ జనరల్ గవర్నమెంట్ ఆసుపత్రి డాక్టర్లకు, సిబ్బందికి సీనియర్ పాత్రికేయులు రామం కృతజ్ఞతలు తెలిపారు.

# గుత్తి పట్టణంలో పండుగ వాతావరణంలో సామూహిక గృహప్రవేశాలకు శ్రీకారం..

**గుత్తి నవంబర్ 12 : ప్రజా జ్యోతి న్యూస్** –గుత్తి పరిధిలోని నెమతాబాద్ హౌసింగ్ లేఔట్ లో గృహాలను ప్రారంభించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు. – గుత్తి పట్టణ పరిధిలోని నెమతాబాద్ హౌసింగ్ లేఔట్ లో 3 లక్షల ఇళ్ల గృహప్రవేశ జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా పండుగ వాతావరణంలో సామూహిక గృహప్రవేశాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు పాల్గొని సామూహికంగా లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇంటి తాళంచెవిలను అందజేశారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, తదితరులు లబ్ధిదారుల ఇళ్ల ముందు మొక్కలు నాటారు. – ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమాన్ని పెద్దఎత్తున అందించాలని రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహ ప్రవేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి నిరుపేద కుటుంబాలు కలలుగన్నది ఈరోజు నెరవేరిందన్నారు. ఒకటిన్నర సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరికి ఇళ్లు ఉంటేనే వారి కుటుంబాలు బాగుంటాయనే మంచి ఉద్దేశంతో మధ్యలోనే ఆగిపోయిన ఇళ్లను నిర్మించి ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో మూడు లక్షల గృహాలకు ఖర్చు 7,500 కోట్లు చేశారని, నియోజకవర్గానికి సంబంధించి 1,300 ఇళ్లు నిర్మాణానికి 4.34 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రాబోయే రోజుల్లో రూరల్ లో మూడు, అర్బన్ లో రెండు సెంట్లు ఇచ్చి ఇల్లు కట్టుకునే అవకాశం కల్పిస్తున్నారన్నారు. సొంత ఇంటి కల నెరవేరడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలకు పెద్దపీట వేసి తల్లికివందనం, 3 గ్యాస్ సిలిండర్ లు, పెన్షన్లు, ఇతర పథకాలు అమలు చేస్తున్నారని, రాబోయే రోజుల్లో అన్ని రకాలుగా బడుగు బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. కాలనీల వారికి పైపులైన్ వేసి తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. గుంతకల్లు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. – ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమాన్ని పెద్దఎత్తున అందించాలని 3 లక్షల గృహ ప్రవేశాలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాకు 71,508 ఇల్లు మంజూరు కాగా, ఐదేళ్లలో 37,994 మాత్రమే కట్టారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 వేల ఇళ్లు కట్టామన్నారు. ఇంకా ఆగిపోయిన ఇళ్లు మార్చిలోపు పూర్తి చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, ఉచిత బస్సు, 3 సిలిండర్లు అందిస్తున్నాం.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తల్లికివందనం కింద ఆర్థిక సహాయం చేశారని, డిఎస్సి కింద ఉపాధ్యాయులను నియమించారని, ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాలనీలో రోడ్లు వేసేందుకు ఎంపీ ల్యాడ్స్ ద్వారా 10 లక్షల రూపాయల మంజూరు చేస్తున్నామన్నారు. ఇక్కడి సమస్యలు మా దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరిస్తామన్నారు. గుత్తి కోటకుపైకి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయాలని, అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గుత్తి పట్టణంకు పామిడిలోని పెన్నా నది నుంచి నీరు తీసుకువచ్చేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకటిన్నర సంవత్సరంలో 3 లక్షల ఇళ్లులు పూర్తి చేసుకోవడం జరిగిందని, జిల్లాలో 9,954 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని, ఈరోజు ఇంటింటికి గృహప్రవేశాల కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇవేకాకుండా చాలా ఇళ్లు రకరకాల దశల్లో ఉన్నాయని, ఇళ్లు పూర్తి చేసుకునేందుకు రాబోయే 3, 4 నెలలు అవకాశం ఉందని, 2026 మార్చిలోపు ఇప్పటికే మంజూరైన ఇళ్లు అన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాని తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి నూతన పథకం అమలు అవుతుందన్నారు. ఇంతకుముందు పిఎంఏవై



1.0 కింద హౌసింగ్ సంబంధించిన పథకం అమలులో ఉందని, వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండవ స్కీమ్ కి వెళు_న్నామని, కాబట్టి ఇప్పటికే మంజూరులు తీసుకున్న ఇళ్లన్నీ మూడు నాలుగు నెలల్లో పూర్తి చేయాలని, వీలైనంతవరకు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో మిగిలిన ఇళ్లన్నీ పూర్తి చేయాలన్నారు. తర్వాత నూతన పథకంలో కొత్త వాళ్లకి పిఎంఏవై అర్బన్ కింద, ఆవాస్ 1, ఆవాస్ ప్లస్ సర్వేలో భాగంగా అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరికైతే స్థలం ఉండి ఇల్లు లేని పరిస్థితి ఉంటే వివరాలతో ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. అహుడా, అర్బన్ డెవలప్మెంట్ కింద అర్బన్ ఏరియాలో నిధులు వచ్చేలా ప్రయత్నం చేస్తామన్నారు. ఇళ్ళు తీసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. – ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ పేదలకు పండుగ వాతావరణంలో ఇళ్లను కట్టించి అందించారని, సీఎం చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్లు కట్టించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను 90 శాతంపైగా హామీలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీఓ ఏబీవీఎస్పి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, డాక్టర్ హిమబిందు, హౌసింగ్ పీడీ శైలజ, డిఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పుణ్యవతి, హౌసింగ్ డిఈ షాషావలి, మున్సిపల్ కమిషనర్ జబ్బర మియా, ఏఈ సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు నెరవేరిన సొంత ఇంటి కళ

- పేదలందరికీ గృహాలు అందించడమే కూటమి లక్ష్యం
- దిగ్విజయంగా పేదలను ఇంటి యాజమానులు చేసే కార్యక్రమం
- లబ్దిదారులకు ఇళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రవికుమార్ సతీమణి , మాజీ ఎంపీపీ కూన ప్రమీల






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయంలో పేదవాడి సొంత ఇంటి కళ నెరవేరింది. రాష్ట్రంలో సొంత ఇల్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం సాకారం చేసింది. అధికాగం చేపట్టిన 17 నెలల్లోనే ఎన్డీఏ ప్రభుత్వం నిర్మించిన 3,00, 192 ఇళ్లను పేదలకు అందించి వారిని ఇంటి యాజమాన్యులు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పొందూరు మండలం లోలుగు గ్రామంలో నిర్వహించిన లబ్దిదారులకు ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి , పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు గూడు కల్పించడమే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత అని పేర్కొన్నారు.గత ప్రభుత్వం హయంలో పేదల సొంత ఇంటి కళగానే మిగిలిపోయిందన్నారు.కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని , గత ప్రభుత్వం నిలిపివేసిన ఇళ్ల నిర్మాణాలకు చెందిన బకాయిలను దశల వారీగా కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. మరిన్ని ఇళ్లను త్వరగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన సత్యారావు ,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,జిల్లా టి. ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , ఎమ్మార్వో వెంకటేష్ రామానుజుల, ఎంపిడిఓ వాసుదేవ రావు, డి.ఈ హౌసింగ్ , పంచాయతీ కార్యదర్శి ,వెలుగు సిబ్బంది , లబ్దిదారులు పాల్గొన్నారు.

## పేదల విద్య, వైద్యం ప్రైవేటీకరణ చేస్తే ప్రజా ఉద్యమం తప్పదు:

కోన రఘుపతి



**బాపట్ల నవంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పేదల విద్య, వైద్య రంగాలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం ప్రజల భవిష్యత్తుతో ఆటలాడటమేనని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి విమర్శించారు. వైయస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బాపట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం బాపట్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు వివిధ సంఘాల ప్రతినిధులు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ రద్దు చేయాలి, “పేదల విద్య కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ, ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పేదలకు ఆశాకిరణాలు. వాటిని ప్రైవేటీకరణ చేయడం అనేది సామాజిక న్యాయానికి విరుద్ధం. విద్య, వైద్యం ప్రైవేటీకరణకు పాల్పడితే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. విద్యా, వైద్య రంగాలు లాభదాయక రంగాలు కావని, వాటి ద్వారా ప్రభుత్వమే సేవ చేయాలన్నారు. ప్రైవేటీకరణ పథకం పేదలపై అన్యాయం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ర్యాలీలో పట్టణ వైసీపీ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వివిధ సామాజిక సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## బాపట్లలో ఆటిజం కేంద్రం నిర్మాణానికి స్థల సేకరణకు ఆదేశాలు



**బాపట్ల నవంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆటిజం కేంద్రం నిర్మాణానికి స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సూచించారు.బుధవారం ఆయన పాఠశాలలోని కొత్త భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆటిజం కేంద్ర గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మానసిక వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఆటిజం కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. భవన నిర్మాణానికి రూ.28 లక్షల నిధులు కేటాయించినట్లు వివరించారు. స్థల సేకరణలో విద్యార్థుల చదువుకు అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు.తదుపరి ఆయన బాపట్ల మండలంలోని ఈస్ట్ పిన్నిబోయినవారిపాలెంలో జిల్లా క్రీడల సముదాయం కోసం కేటాయించిన సర్వే నంబర్ 1515లోని 7 ఎకరాల 55 సెంట్ల భూమిని పరిశీలించారు. భూమి స్థితిగతులు, క్రీడా సముదాయ నిర్మాణానికి అవసరమైన అంశాలపై అధికారులు ఇచ్చిన వివరాలు తెలుసుకున్నారు. డిపిఆర్ సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఐఈడి కోఆర్డినేటర్ జ్యోష్న తదితరులు పాల్గొన్నారు.

## 16 నెలల్లో రాయచోటిని ఎంతో అభివృద్ధి చేశాం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి నవంబర్ 12 ప్రజా జ్యోతి** కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో రాయచోటి నియోజకవర్గం విస్తృత అభివృద్ధి దిశగా పయనిస్తోందని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.బుధవారం చిన్నమండెంలో జరిగిన 3 లక్షల ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాయచోటి ప్రాంతంలో తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేశామని అన్నారు.“రూ.30 కోట్లతో బోర్లు వేసామని, అదే విధంగా జలజీవన్ మిషన్ కింద రూ.300 కోట్ల వ్యయంతో రాయచోటి నియోజకవర్గంలోని 840 గ్రామాలకు శుద్ధి చేసిన తాగునీరు అందిస్తున్నాం” అని మంత్రి వివరించారు.

## పేదవాడి కల నెరవేర్చేది కూటమి ప్రభుత్వమే

**అర్హుడైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరుస్తాం**

**వీరబల్లి మండలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఈవై) 1.0 స్కీం ఇళ్లను ప్రారంభించిన**

**రాజంపేట టిడిపి ఇన్చార్జ్ మరియు రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్**

**చమర్తి జగన్మోహన్ రాజు**



**వీరబల్లి నవంబర్ 12 ప్రజా జ్యోతి** మాటలు కాదు చేతల్లో నిరూపించే ప్రభుత్వమే కూటమి ప్రభుత్వం ప్రతి ఆంధ్రుడు గర్వించేలా ప్రజా పాలన అన్నమయ్య జిల్లాలో రాష్ట్ర రథసారథి, గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు పర్యటిస్తున్న సమయంలోనే తాను టిడ్కో ఇళ్లను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్మోహన్ రాజుగారు తెలియజేశారు. బుధవారం రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం షికారు పాలెం నందు ఆయన టిడ్కో గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సొంతింటి కల ఉంటుందని, నిరుపేదలు ఆర్థిక స్తోమత లేనివారు, పేదలకు సొంతింటి కల తీరని లోటు అని, ఆ లోటును పూడ్చేందుకు ప్రతి ఒక్కరికి సమాజంలో గౌరవం గా జీవించేందుకు కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలలు నెరవేర్చే బాధ్యత తీసుకుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు భాను గోపాల్ రాజు, హౌసింగ్ డి ఈ మురళీకృష్ణ, ఏఈ, మల్లికార్జున, వీరబల్లి క్లస్టర్ ఇంచార్జ్ పోరుమామిళ్ల చలపతి, మట్లి సింగల్ విండో ప్రెసిడెంట్ రాజా నాయుడు, వీరబల్లి సింగల్ విండో ప్రెసిడెంట్ అమరేశ్వర రాజు, టిడిపి నాయకులు భూషయ్య నాయుడు, హరినాథ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తాటికుంటపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రాజు, సింగల్ విండో డైరెక్టర్ దుర్గం ఆంజనేయులు, సుధాకర్,గ్రామ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, రాజ కొండ, ఎల్లప్ప, రాజారాం, జయపతి, రమేష్ కుమార్, జయచంద్ర రెడ్డి, మనోహర్, అస్మాన్, మైనార్టీ నాయకుడు ఇబ్రహీం, ఎస్సీ నాయకులు ఆమూరి రామయ్య, లక్ష్మణ్, హిమాల్, సింహాద్రి, రానా, ఈనాపతి, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## మదనపల్లెలో ఏం జరుగుతోంది..

**యమున మృతదేహం గుట్టుగా తిరుపతికి తరలింపు**

**కిడ్నీ రాకెట్ కేసులో ప్రాణాలు కోల్పోయిన “యమున” మృతదేహం కు పోస్టుమార్టం చేయకుండానే తరలించడంపై విమర్శలు**

**పట్టణ ప్రజల్లో కట్టెల తెంచుకుంటున్న ఆగ్రహం**



**మదనపల్లె నవంబర్ 12 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో గురువారం ఇద్దరు మంత్రుల పర్యటన ఉన్న నేపథ్యంలో కిడ్నీ రాకెట్ ముఠా చేతల్లో ప్రాణాలు కోల్పోయిన విశాఖపట్నం కు చెందిన యమున (29) మృత దేహాన్ని అధికారులు, మదనపల్లె జిల్లా ఆస్పత్రి మార్చురీ నుండి బయటకు తీసి గుట్టుచప్పుడు కాకుండా తిరుపతికి తరలించేశారు. ప్రతిపక్ష పార్టీలు శవ రాజకీయాలు చేసే అవకాశం ఉందన్న అనుమానంతో తిరుపతికి పంపించేశారని తెలిసింది. మదనపల్లెలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం, టమోటా మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాలకు రాష్ట్ర ఆరోగ్య, పౌరసరఫరా శాఖల మంత్రుల పర్యటన ఉన్న నేపథ్యంలో మృతదేహాన్ని తిరుపతికి తరలించడంపై తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి.

# ఢిల్లీ ఘటన బాధిత కుటుంబాలకు సిపిఎం సంతాపం

జ్యుడీషియల్ విచారణ జరగాలి జిల్లా కమిటీ సభ్యులు కామనురు శ్రీనివాసులు రెడ్డి డిమాండ్.

**గోపవరం నవంబర్ 12 ( ప్రజా జ్యోతి న్యూస్)** దేశ రాజధానికి నట్టనడిబొడ్డున సోమవారం రాత్రి జరిగిన భయంకరమైన బాంబు దాడిని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఈ పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియచేసింది. ఈ మేరకు జిల్లా కమిటీ సభ్యులు కామనూరు శ్రీనివాసులు రెడ్డి,పి చాంద్ బాషా ఒక ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీకి చుట్టుపక్కల ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు, తుపాకులు స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వస్తుండడం పట్ల తీవ్రంగా కలత చెందుతున్నామని సి పి ఎం పేర్కొంది. ఇప్పుడు ఈ దాడికి ఆ పేలుడు పదార్థాల స్వాధీనానికి సంబంధం వుందని అనుమానాలు కూడా వ్యక్తమ వుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. దీన్నిబట్టి చూస్తుంటే ఇదంతా ఒక పథకం ప్రకారం అమలు చేసిన ప్రణాళికలా వుందని తెలుస్తోందని పేర్కొంది. ఈ నెట్వర్క్ వెనుక ఎవరున్నారో వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని సిపిఎం పేర్కొంది. ఇంటెలిజెన్స్ వర్గాల, అంతర్గత భద్రతా యంత్రాంగం ఘోర వైఫల్యాన్ని ఈ దారుణ ఘటన మరోసారి బట్టబయలు చేసిందని సిపిఎం విమర్శించింది. గతంలో అనేక సంఘటనలు జరిగినా, పదే పదే హెచ్చరికలు వచ్చినా సంబంధిత అధికారులు ఇలాంటి దాడుల నివారణలో విఫలమయ్యారని విమర్శించింది. ఈ పేలుళ్ళపై నిష్పాక్షికంగా, పారదర్శకంగా, నిర్దిష్ట కాలపరిమితిలో జ్యుడీషియల్ విచారణ




జరగాలని డిమాండ్ చేసింది. నిఘా, భద్రతా వైఫల్యాలకు బాధ్యులెవరో నిర్ధారిం చాలని కోరింది. ఉగ్ర నెట్వర్క్ ను గుర్తించి, ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయాలని కోరింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడి, సమాజాన్ని విభజించాలని చూస్తున్న విద్వేష రాజకీయాలను నిరసించాల్సిందిగా ప్రజలకు పిలుపిచ్చింది ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా శాంతి, సామరస్యతలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్ల
అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త ఇల్లు మంజూరు చేస్తున్నాం
కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
చిన్నపడుగుపాడులో పండగ వాతావరణంలో పేదల ఇళ్ల గృహప్రవేశాలు



**కోవూరు, నవంబర్ 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేస్తుందని జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్ల తెలిపారు. బుధవారం ఉదయం కోవూరు మండలం చిన్న పడుగుపాడు స్టౌవ్ బీడి కాలనీ రైల్వే ట్రాక్ వద్ద ఉన్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ లేఅవుట్ లో నూతనంగా పూర్తిచేసిన పేదల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్ల, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. తొలుత కలెక్టర్, ఎమ్మెల్యే నూతన గృహాలను ప్రారంభించి, లబ్ధిదారులకు గృహాలకు సంబంధించిన తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2024-25లో నిర్మాణాలు పూర్తి చేసుకున్న సుమారుగా మూడు లక్షల ఇళ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారని చెప్పారు. నెల్లూరు జిల్లాలో 19,678 ఇళ్లను ప్రారంభించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా నేడు కోవూరులోని పడుగుపాడు నందు 38 ఇళ్లను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, అన్ని ఇళ్ల నిర్మాణాలను కూడా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. అలాగే పీఎంఏవై 2.0 ద్వారా అర్హులైన పేదలందరికీ నూతనంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు 2838 అర్హులైన పేదలకు నూతన గృహాలు మంజూరు చేసినట్లు చేసినట్లు. సొంత ఇల్లు లేని పేదలందరూ స్థానిక సచివాలయాల్లో సంప్రదించి హౌసింగ్ వెబ్సైట్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సొంత ఇంటి కలను నిజం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ దివంగత నందమూరి తారకరామారావు తలపెట్టిన పేదలకు సొంతింటి కలను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో లేఔట్లలో మౌలిక వసతులు కల్పించకుండా, అర్హులైన వారికి ఇళ్లను ఇవ్వకుండా ఎవరెవరుకో ఇచ్చారని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో ప్రస్తుతం కొత్తగా ఇళ్లకు సుమారు పదివేల మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ త్వరలోనే ఇళ్ల పట్టాలు అందిస్తామని ఆమె చెప్పారు. దశలవారీగా అర్హులందరికీ ఇళ్లను మంజూరు చేస్తామని ఆమె చెప్పారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ కాలనీలో అన్ని మౌలిక వస్తువులు కూడా కల్పిస్తామని, పేదల గృహ నిర్మాణాలను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్, ఆర్డీవో అనూష, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద రోగులకు,వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహకారం ఆదర్శనీయం.

కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్అధ్యక్షులు గాంధీభగవాన్ రాజు

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 12.** పేద రోగులకు, పేద విద్యార్థులకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న ఆర్థిక సహకారం ఎంతో ఆదర్శనీయమని పాలకొల్లు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీభగవాన్ రాజు అన్నారు. పాలకొల్లు కాస్మో క్లబ్ వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో నలుగురు పేద రోగులకు వసుధ ఫౌండేషన్ మంజూరు చేసిన రూ. 40వేల ఆర్థిక సహాయాన్ని జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడాకారుల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు మన జిల్లాలోనూ, రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో కూడా పేద రోగులకు పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిస్తూ అండగా నిలవడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమం అన్నారు. వసుధ ఫౌండేషన్ పేద రోగులకు , పేద విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక సహాయం తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేలా ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజుకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాలకొల్లు, ఆచంట, నరసాపురం నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న నిరుపేద రోగులను గుర్తించి వారి కష్టాలను, దుర్భర పరిస్థితిని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజుకు తెలియపరిచి ఫౌండేషన్ ద్వారా పేద రోగులకు సాయం అందించేలా నిరంతరం కృషి చేస్తున్న వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజును గాంధీ భగవాన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి టెన్నిస్ క్రీడాకారుడు, అనకాపల్లి ఏఎంఏఎల్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ వి ఏ ఎస్ నాయుడు, మరొక జాతీయస్థాయి టెన్నిస్ క్రీడాకారుడు రాధాకృష్ణ లు మాట్లాడుతూ పేద రోగులకు నిరంతరం ఒక మహా యజ్ఞంలో ఆర్థిక సాయం అందిస్తున్న వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజు ను ఉన్నత స్థాయిలో స్థిరపడిన ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని కష్టాల్లో ఉన్న పేదలకు ఎంతో కొంత సాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ద్వారా వడ్లవాని పాలెం గ్రామానికి చెందిన సాగిరాజు బేబీకి రూ.



10వేలు, చింతపల్లి గ్రామానికి చెందిన తుంటి వెంకటేశ్వరరావు కు రూ. 10వేలు, కృష్ణాజిల్లా మాట్లం గ్రామానికి చెందిన టి లక్ష్మికి రూ.10వేలు, పాతపాడు గ్రామానికి చెందిన కే వెంకన్నకు రూ. 10వేలు అందజేశారు. ఆర్థికసాయం అందుకున్న రోగులంతా వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు క్షత్రియ పరిషత్ అధ్యక్షులు చేకూరి సూరిబాబు, జాతీయస్థాయి టెన్నిస్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గొట్టుముక్కల బూన్ రాజు, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, కలిదిండి గణపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడొద్దు

: అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం

**నెల్లూరు, నవంబర్ 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యనందించేలా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా సిటీ నియోజకవర్గంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పొంగూరు నారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎనిమిదవ డివిజన్లోని స్టోన్ హౌస్ పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ స్కూల్ తో పాటు.. 14వ డివిజన్లోని మల్లెల సంజీవయ్య స్కూల్ ఆధునీకీకరణ పనులపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి పరిశీలించారు. అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల ఆధునికీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వి ఆర్ మున్సిపల్ హై స్కూల్ కంటే మెరుగ్గా మౌలిక వసతులు ఉండాలన్నారు.. నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీ



పడుద్దని అధికారులను ఆదేశించారు.. తాను తరచుగా ఆకస్మిక తనిఖీలు చేస్తుంటానని.. పనులలో జాప్యం నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, 14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి మల్లి,టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాచమల్లు ఆధ్వర్యంలో 7వ రోజు మొదలైన రిలే నిరాహార దీక్షలు




**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ జైస్తాది శారదా మహిళ కౌన్సిలర్లు గుర్రం లావణ్య, జయంతి, మాజీ కౌన్సిలర్లు పిట్టభద్రమ్మ, ఉట్టి వెంకటరమణ, నియోజకవర్గ అంగన్వాడి సెంటర్ల అధ్యక్షురాలు గజ్జల కళావతి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మద్దూరు దేవి, అలాగే కొత్త చాట గురమ్మ ఆధ్వర్యంలో 7వ రోజు మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది ఈ దీక్షకు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి కి చెందిన పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరువురి యాచకులకు అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఒకరు , అన్వర్ థియేటర్ ఆవరణములో మరొకరు గుర్తు తెలియని యాచకులు మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి ముడు రోజులు గడిచినా బందువులు ఎవరు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మోరే లక్ష్మణరావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు ఉదయం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. పోలీసులు పలువురు అభినందించారు సామాజిక సేవలో నిరంతరం ముందుండే ఈ సంస్థ ఇటువంటి కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,అశోక్,కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు మరియు ప్రసన్న , సురేష్, మైకేల్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.82972 53484,9182244150.

## కమలాపురం తెదేపా కార్యాలయంలో ప్రజా దర్బార్



**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం తెదెపా కార్యాలయం లో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలు అర్జిల రూపంలో తీసుకున్న కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజలు పాల్గొన్నారు. సమస్యలు వెంటనే పరిష్కారం చెయ్యాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చైతన్య రెడ్డి. మాక్ అసెంబ్లీకి సెలెక్ట్ అయిన వడ్ల తేజ నరసింహచారిని అభినందించిన ఎమ్మెల్యే. కమలాపురం నగర పంచాయతీ పరిధిలో పాత స్టేట్ బ్యాంకు వద్ద నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కోటి 26 లక్షల రూపాయలతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే చైతన్య రెడ్డి. 8 స్వయం సహాయక సంఘాలకు కోటి 5 లక్షల మెగా చెక్కును.115 మంది చిరు వ్యాపారులకు పీఎం స్వామిది 17 లక్షల 25 వేల రూపాయలు మెగా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు.

## మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమ ర్యాలీ




**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైసిపి అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అన్వర్ థియేటర్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం దగ్గర నుంచి ఎమ్మార్వో ఆఫీసు వరకు వైఎస్ఆర్సీపీ నియోజవర్గ నాయకులు కార్యకర్తలు ,ప్రజల నడుమ సాగిన వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ అనంతరం ఎమ్మార్వో ఆఫీసు లో ఆర్.ఐ కి వినతి పత్రం అందించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి.

# గోకవరం మండలంలో పీఎం అవాస్ యోజన 2.0 గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు

పేదవారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం
పాల్గొన్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కలెక్టర్ కీర్తి చేకూరి, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్
కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గంలోని గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులు, గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "పేదవారి స్వంత ఇంటి కల సాకారం అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అవాస్ యోజన 2.0 ద్వారా ఇంకా పూర్తికాని ఇళ్ల నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత అందిస్తున్నాయి," అని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో జల జీవన్ మిషన్ కింద కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చినట్లు చెప్పారు. కలెక్టర్ కీర్తి చేకూరి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని నేడు గృహప్రవేశాలు చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పేదవారికి సొంత ఇల్లు కల్పించడం కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం లో అభివృద్ధి పరుగులు పెడుతుంది అని, సూపర్ సిక్స్ విజయవంతం గా అమలు చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పండగ వాతావరణం తలపించిన టిడిపి నేతల ప్రమాణ స్వీకార కార్యక్రమం

**జి.కొండూరు:( నవంబర్ 12 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి. కొండూరులో పాత శివ సాయి హొటల్ ముందు మామిడి తోటలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుల గ్రామ, పార్టీ కార్యకర్తల పలు పదవులపై జరిగిన ప్రమాణ స్వీకారం పండగ వాతావరణంను తలపించింది. టిడిపి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు,గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ కమిటీ బూత్ కన్వీనర్లు, ఇన్చార్జులు, క్లస్టర్ ఇంచార్జిలు పలువురు టిడిపి నేతలు,తదితరులు పాల్గొన్నారు. పచ్చని మామిడి తోట నందు పసుపు రంగుల జెండాలతోనూ...పలు రకాల ఫ్లెక్సీలతోనూ... డిజె సౌండ్లతోను... భారీ టెంటులతో...టపాసుల మోతలతో.. .పలు రకాల రుచికరమైన వంటకాలతో నేతల,కార్యకర్తల ఉత్సాహ నడుమ టిడిపి నేతల ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టడం ఆనందదాయకమని, ప్రమాణ స్వీకారానికి వచ్చిన పలువురు నేతలు నెట్టెం రఘురాం, నాగులు మీర,అశోక్ బాబు, రాజేంద్రప్రసాద్...తదితర నాయకులు మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి 3 వేల మంది వస్తారని అనుకున్నప్పటికీ...6 వేల మంది టిడిపి కార్యకర్తలు, నాయకులు తరలి రావడంతో.... భోజనం తయారీ నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తగా భోజనాలను త్వరితగతిన తయారు చేయించి,అందరికీ అందే విధంగా రుచికరమైన భోజనాలను అందించడం విశేషంగా చెప్పవచ్చు. ఈ ప్రమాణ స్వీకారానికి మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా.. జిల్లా ప్రధాన కార్యదర్శి నెట్టెం రఘురాం చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ నెట్టెం రఘురాం,రాజేంద్రప్రసాద్ నాగులు మీర, అశోక్ బాబు తదితర నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం టిడిపి జిల్లా నెట్టెం రఘురాం జి.కొండూరు మండల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు కార్యదర్శి లంక నాగేశ్వరరావు (నాని)బూతు కన్వీనర్లు, కస్టర్ ఇన్చార్జిలు అలాగే ఇబ్రహీంపట్నం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దర్ల రవి, మైలవరం మండల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జోనెపోయిన గోపాలస్వామి మరియు రెడ్డిగూడెం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి గ్రామ పార్టీ కన్వీనర్లు,బూతు కన్వీనర్లు ఇన్చార్జులతో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ ప్రమాణ స్వీకరణ సభా వేదికపై ఉయ్యూరు











వెంకట నరసింహారావు,బీసీ సంఘ నాయకులు పటాపంచుల నరసింహారావు,ఇందిరా ప్రియదర్శిని, అంకేం సురేష్, జంపాల సీతారామయ్య చేన్ను బోయిన చిట్టిబాబు,టిడిపి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు(నాని) , విజయ్ బాబు తదితరులు సభ వేదికపై కూర్చొనగా ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్,ఈమని మురళీకృష్ణ, సుఖవాసి శ్రీహరి,లంకా లితిష్, మాచినేని రాజశేఖర్, బాలకృష్ణ,గంగాధరావు పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయే తరానికి... కాబోయే నాయకుడు నారా లోకేష్

శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కితాబు!

**జి.కొండూరు:( నవంబర్ 12 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి. కొండూరు లో శివ సాయి హొటల్ నందు ఉన్న మామిడి తోటలో బుధవారం మైలవరం నియోజకవర్గం లోని పలు మండలాల గ్రామాల అధ్యక్ష కార్యదర్శుల ప్రమాణ స్వీకారం మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా కార్యదర్శి నెట్టెం రఘురాం, మైనార్టీ సంక్షేమ సంఘం చైర్మన్ నాగుల్ మీరా, కృష్ణ-గుంటూరు జిల్లాల ఉమ్మడి కార్యదర్శి రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొనగా..ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గం లోని.. అన్ని మండలాల్లోని అధ్యక్ష కార్యదర్శులను అన్ని అర్హతలు ఉన్న,పార్టీ కోసం నిరంతరం పనిచేసే నాయకులను గుర్తించి ఆయా మండలాల నాయకుల ఆదేశాల ప్రకారం అందరికీ ప్రాధాన్యత కల్పిస్తూ...పదవిలో ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో 6 సంవత్సరాలు పదవుల నిర్వహించిన అధ్యక్ష...కార్యదర్శులను నిలుపుదల చేసి పార్టీ అధిష్టాన ప్రకారం మంత్రివర్యులు యువ నాయకులు నారా లోకేష్ సూచనల ప్రకారం కొత్తవారికి...యువతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఇప్పుడు నూతనంగా ఎంపికైన నాయకులు వచ్చే గ్రామపంచాయతీ మండల ఎంపీపీ,జడ్పిటిసి,సహకార సొసైటీ ఎన్నికల్లో... అలాగే 2029 సంవత్సరంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందేటందుకు నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే వసంత పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. గ్రామ పార్టీ పదవులను ఆయా-గ్రామాల ఉన్న నాయకులకే ఎంపిక చేయమని చెప్పారని స్థానిక నాయకులకే ఇవ్వడం జరిగిందని వసంత తెలిపారు. గత ప్రభుత్వ విధానాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదన్నారు. అయినప్పటికీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా అమలపరుస్తున్నారన్నారు. మన రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో నడిపించేటందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ పలు విదేశాలకు వెళ్లి మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేటందుకు, పెట్టుబడిదారులను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయల పెట్టుబడులు మన రాష్ట్రంలో పెట్టడానికి పెట్టుబడుదారులు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. మన రాష్ట్రంలో పరిసరాలు నెలకొల్పితే రానున్న కాలంలో యువతకు ఉద్యోగ అవకాశాలు నిండుగా ఉంటాయన్నారు. నాకు మైలవరం నియోజకవర్గం లో ఎవరితోనూ ఎలాంటి విభేదాలు లేవన్నారు. నేను అందరినీ కలుపుకొని పోతానన్నారు. బందు ప్రీతికి తావు లేదన్నారు. 16 నెలల కాలంలో నియోజవర్గంలో అనారోగ్యంతో కష్టాల్లో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి చెక్కుల రూపంలో 11 కోట్ల బాధితులకు అందించడం జరిగిందన్నారు. అలాగే నియోజవర్గంలోనే అన్ని ప్రధాన రహదారులను నిర్మించేటందుకు ప్రతిపాదనలను పంపానని రెండు... మూడు మాసాలలో ఆ పనులు పూర్తి అవుతాయని ఎమ్మెల్యే వసంత తెలిపారు. నేడు రాబోయే తరానికి- కాబోయే యువ నాయకుడు మన నారా లోకేష్ అని ఎమ్మెల్యే వసంత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా







ప్రధాన కార్యదర్శి నెట్టెం రఘురాం, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా చైర్మన్ నాగుల్ మీర, కృష్ణ-గుంటూరు జిల్లాల కార్యదర్శి రాజేంద్రప్రసాద్, తదితర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా, జంపాల సీతారామయ్య, చెన్నుబోయిన చిట్టి బాబు,పెద్దర్ల రవి, జి.కొండూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి లంక నాగేశ్వరరావు(నాని), మైలవరం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జోనబోయిన గోపాల స్వామి, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్, బిసి సంఘ నాయకులు పటా పంచుల నరసింహారావు, అంకేం సురేష్, సతీమణి అంకేం ఇందిరా ప్రియదర్శిని, సుఖవాసి శ్రీహరి,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణం కాకమునుపే కాంట్రాక్టర్లకు నగదు అందించిన వైసీపీ ప్రభుత్వం

**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఇళ్ల నిర్మాణం పూర్తి కాకమునుపే గత వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నగదు అందించిందని కానీ పేదలకు ఇళ్లు మాత్రం అందలేదని బిజెపి పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ముందుగా ఢిల్లీలో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ..ఘటనలో మృతులకు సానుభూతి తెలిపారు. ప్రధాని మోదీ ప్రతి పేదవారికి సొంత ఇళ్లు వుండాలని యోచించి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇంటి నిర్మాణాలు చేపట్టి, రాష్ట్రాలను భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. ఈ క్రమంలో ప్రొద్దుటూరుకు 13,500 ఇళ్లు మంజూరు చేసి, రాష్ట్రంలో గతంలో అధికారంలో వున్న వైసీపీ ప్రభుత్వానికి స్థల సేకరణ, ఇంటి నిర్మాణం కోసం ఒక్కో ఇంటికి లక్షా ఎనభై వేల రూపాయల నిధులు మంజూరు చేసిందని వివరించారు.



అర్హులైన లబ్ధిదారుల ఎంపిక బాధ్యత గ్రామ, వార్డు సచివాలయాలకు అప్పజెప్పిందన్నారు. కాగా కనీసం ఐదు వేల ఇళ్లు కూడా పూర్తి కాకమునుపే సచివాలయ ఉద్యోగులు గత కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి, లక్షల రూపాయలు మాయం చేశారని ఆరోపించారు. కావున వెంటనే సచివాలయ ఉద్యోగులు స్పందించి కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకుని వచ్చి లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ, ఉపాధ్యక్షురాలు రెడ్డి ప్రసన్న, కార్యదర్శి హరికృష్ణ, నాయకులు వెంకట నారాయణ, వెంకట నాయుడు, నాగరాజు, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు లో భారీ నిరసన ర్యాలీ

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై నిరసనగా భారీ ర్యాలీ లో పాల్గొన్న గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి శ్రేణులు
గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మెరిగా మురళి ఆద్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీ.




**గూడూరు, నవంబర్ 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** ప్రత్యేకంగా పాల్గొన్న కొడవలూరు భక్తవత్సల్ రెడ్డి, పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి. భారీగా తరలివచ్చిన వైఎస్సార్సీపీ శ్రేణులు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజలతో కలిసి నిరసన చేపట్టిన వైఎస్సార్సీపీ. ర్యాలీలో పాల్గొన్న మేరీగ మురళి తో కలిసి పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ,మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు నాయకులు

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన




**కుక్కునూరు,ప్రజా జ్యోతి, నవంబర్ 12** :మండల కేంద్రంలో 2026 సంవత్సరం లో జరగబోయే కామన్ పరీక్షల కేంద్రాలను ముందస్తుగా పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బ్రాంచ్ ఏలూరు అధికారి పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలకు ముందస్తుగా ఏర్పాట్లు పరిశీలించేందుకు కే జి బి వి,జెడ్పీహెచ్ఎస్ లో రెండు సెంటర్లును పరిశీలించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కామన్ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకు మంచి విద్యా ప్రమాణాలు పెంపొందించాలని, విద్యా లో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అలాగే ప్రతి విద్యార్థి కి ఆపార్ ఐడి క్రియేషన్ 100 శాతం పూర్తి చేయాలని తెలియజేశారు. రాబోయే పదో తరగతి పరీక్షలు యందు ఉత్తీర్ణత విజయ కేతనం మెటీరియల్ ద్వారా వెనక బడిన విద్యార్థుల ప్రత్యేక తరగతులు ద్వారా అందరు ఉత్తీర్ణత సాధించాలని ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొయ్యల గూడెం డిప్యూటీ డిఈఓ రామన్న దొర, మండల విద్యాశాఖా అధికారులు కృష్ణ ప్రసాద్,గిరి భగవాన్ కే జీ బీ వి సుశీల,పాల్గొన్నారు

## వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం కు హాజరైన కూడేరు మండలం వైసీపీ నాయకులు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఉరవకొండ నియోజకవర్గంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉరవకొండ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన వైసీపీ 5 మండలాల వైసీపీ నాయకులు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,దొంగల భయపరెడ్డి,దొంగల ఈశ్వర్ రెడ్డి,బండారు ఎర్రిస్వామి,బండారు శ్రీనివాసులు,కుమ్మర రాంమోహన్,లక్ష్మన్న యాదవ్, శివరాంపేట వినోద్ కుమార్,పెద్ద ఉజ్జినయ్య, హనుమంత్ నాయక్,విజయ్,గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి కార్యకర్తలే బలం..బలగం.

పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడంలో తెదేపాకే సాధ్యం.
పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆచంట ఎమ్మెల్యే పితాని తనయుడు పితాని వెంకట్ .



**పోడూరు, నవంబర్ 12,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని క్రమశిక్షణ కలిగిన పార్టి తెలుగుదేశం పార్టి అని ఆచంట ఎమ్మెల్యే పితాని తనయుడు పితాని వెంకట్ అన్నారు. బుధవారం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనల మేరకు పండుగ వాతావరణంలో మార్టేరు వేణుగోపాల ఆడిటోరియం నందు మండల, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ల,గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్లు,గ్రామ మరియు బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పితాని వెంకట్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీలో సమచిత స్థానం కల్పించడంలో తెలుగుదేశం ముందుంటుందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలమని వారే నిజమైన సైనికులన్నారు. పదవులు పొందిన ప్రతీ ఒక్కరూ పదవిని అలంకార ప్రాయంగా చూడకుండా ప్రతీ కార్యకర్తకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని దిశా నిర్దేశం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, కూటమి సూచించిన వారంతా విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ పరిశిలికులు రుద్రరాజు వెంకటరామరాజు , అచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు,ఎస్ కె జిన్నా అలీ, వెలగల బులిరామిరెడ్డి , చింతపల్లి రామకృష్ణ ,కర్రి అచ్చుత రామ రెడ్డి, నాలుగు మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గంలో సంపూర్ణమైన నాయకుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్

టీడీపీ పార్టీ జిల్లా కార్యదర్శి నెట్టెం రఘురాం కితాబు

**జి.కొండూరు:( నవంబర్ 12 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ మండల కేంద్రమైన జి.కొండూరులోని చెవుటూరు మామిడి తోటలో.... బుధవారం మైలవరం నియోజకవర్గంలోని అన్ని మండలాల. ..గ్రామ పార్టీల అధ్యక్ష...కార్యదర్శుల ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అధ్యక్షత వహించగా... ఈ సందర్భంగా జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి నెట్టెం రఘురాం మాట్లాడుతూ... మైలవరం నియోజవర్గానికి సంపూర్ణమైన నాయకుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దొరకడం శుభ పరిణామం అన్నారు. గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను అత్యంత మెజార్టీతో గెలిపించడం అభినందనీయమన్నారు. 1982వ సంవత్సరంలో ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటికి 42 సంవత్సరాలు కావొస్తుందన్నారు. ఆనాటి ఎన్టీ రామారావు నుండి నేటి చంద్రబాబు నాయుడు వరకు తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ నేటి వరకు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆనాడు ఎన్టీ రామారావు సమాజమే దేవాలయం... ప్రజలే నా దేవుళ్ళు అని చెప్పిన మహనీయులు ఎన్టీ రామారావు అన్నారు. ఆనాటి ఎన్టీఆర్ ఆశయాలను నేటి చంద్రబాబు తూచ-తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగానే మైనార్టీ సంక్షేమ సంఘం చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక జోగి రమేష్ ఈ మధ్యకాలంలో అవాకులు- చవాకాలు పేలారని కానీ పాపం పండటంతో కల్తీమద్యం కేసులో ముద్దాయిగా ఇరుక్కు పోయాడని, నాగులు మీర అన్నారు. కల్తీ మద్యం తప్పు చేసిన దొంగ జోగి రమేష్ అని నువ్వు జైలుకి వెళ్ళడం.. ఆలస్యం అయినా చట్టం తన పని తాను చేసుకుంటూ పోయిందని అందుకే జైలు ఊసులు లెక్కపెడుతున్నాడని హెద్దేవా చేశారు. దొంగే...దొంగ అన్నట్లు ఉంది జోగి రమేష్ విధానం,ప్రతిసారి జోగి రమేష్ బీసీనని గొప్పలు చెప్పుకుంటున్న జోగి రమేష్ బీసీలకు తన మంత్రిగా ఉన్నప్పుడు ఏ న్యాయం చేశాడో చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా నష్టాల్లో ఉన్న రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రభుత్వాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగానే.. ఎన్టీఆర్ జిల్లా ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ... ప్రతిసారి పార్టీకి కట్టుబడి సైనికులుగా పనిచేసే కార్యకర్తలే... పార్టీకి గొప్ప వరం అన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో... రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నీతి-నియమాలను బంగాళాఖాతంలో కలిపారని, కల్తీ మద్యం ఇసుక మాఫియా.. బూడిద మాఫియా అన్ని అవినీతి అక్రమాలకే ఆద్యం పోసారని ఆమె దుయ్యపట్టారు. నేడు చంద్రబాబు నాయుడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం, అన్నదాత, మహిళలకు ఉచిత బస్సుల ప్రయాణం, ఇలా అనేక సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక బంగారం అయితే.. నేడు చంద్రబాబు హయాంలో ఇసుక ఉచితంగా లభిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని, వచ్చే 2029 సంవత్సర



ఎన్నికల్లో.... మన మైలవరం నియోజకవర్గ అసెంబ్లీ నుండి టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమన్నారు. ఈ సందర్భంగానే పలువురు నేతలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జంపాల సీతారామయ్య, చేన్ను బోయిన చిట్టిబాబు, పెద్దర్ల రవి, విజయబాబు , నాగేశ్వర రెడ్డి, లంకా లితీష్ ,అంకేం సురేష్, పజ్జురు విజయ్, ఉయ్యూరు వెంకట నరసింహారావు, బీసీ సంఘ నాయకులు పటాపంచుల నరసింహారావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు , కార్యదర్శి లంక నాగేశ్వరరావు(నాని), సుఖవాసి శ్రీహరి, బాలకృష్ణ, మాచినేని రాజశేఖర్, గంగాధరావు, పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాపాగ్ని నది - తుమ్మలూరు ప్రాజెక్ట్

**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ రాజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** కర్ణాటక రాష్ట్రంలోని నంది కొండల్లో పుట్టి రెండు రాష్ట్రాల (కర్ణాటక,ఆంధ్రప్రదేశ్), నాలుగు జిల్లాలు ( చిక్ బల్లపూర్, చిత్తూరు, అనంతపురం అలాగే కడప), 30 మండలాలు (కర్ణాటకలో 5, ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ లో 25) అనేక పల్లెల గుండా దాదాపు 205 కిలోమీటర్లు ప్రయాణం చేసి కడపజిల్లా లోని కమలాపురం దగ్గర పెన్న నదిలో కలుస్తుంది. ఈ నదీ పరీవాహక ప్రాంతంలో సరాసరి వర్షపాతం 60 నుండి 80 సెంటిమీటర్లు. ఒక 15 సంవత్సరాల క్రితం వరకూ ఈ నది కి నీళ్లు బానే వచ్చేవి.దాదాపు సంవత్సరం లో 6 నుండి 7 నెలలు నదిలో నీటి ప్రావహం ఉండేది,దానిములంగా భూగర్భ జలాలు పెరిగినది వెంబడి ఉన్న గ్రామాల్లోని ప్రజలు నది ఒడ్డమ్మడి, అక్కడక్కడ నదిలోని మిట్ట ప్రాంతాల్లో దోస, పుచ్చకాయ పంటలు వేసుకునే వారు ఎప్పుడన్నా పంట మార్చి వరకు ఉండి నీళ్లు లేకపోతే ఒకఅడుగు సాలు లోపలికి గుంత లా తీస్తే నీళ్ల ఉటలు వాటి ద్వారా పంట పండిస్తారు. అంతలా భూగర్భ జలాలు ఉంటాయి. నదిపరివాహ ప్రాంతాల్లో ని గ్రామాల్లో కూడా 7 నుండి 13 అడుగుల్లోనే పుష్కలంగా నీళు ఉండేవి, రైతులు పై ఫిల్టర్ వేసుకొని మోటర్ల ద్వారా మళ్లకు/పొలాలకు నీళ్లు పారగట్టుకొనేవారు. రాను రాను వర్షాభావ పరిస్థితులు ఏర్పడటం పై ప్రాంతం లో చిన్న సైజు అనకట్టలు కట్టుకోవడం (మన రాష్ట్రంలో 3 చిన్న అనకట్టలు ఒక పెద్ద ప్రాజెక్ట్ వెళిగల్లు 4.6 టిఎంసి తో కట్టారు) కర్ణాటక ప్రాంతంలో కూడా చిన్న చిన్న అనకట్టలు కట్టుకోవడం వల్ల నది దిగువ పరివాహ ప్రాంతాల్లో నీళ్లు రావటమే గగనమైంది. ఒకప్పుడు సంవత్సరం లో 6 నుండి 7 నెలలు నీళ్లు పారే నది ఇప్పుడు కనీసం సంవత్సరానికి 3 రోజులు కూడా నది వెడల్పున నీళ్లు రావటం లేదు ఒకవేళ వచ్చినా ఈ ఇసుకాసురు వల్ల నదిలోని ఇసుకను బెంగళూర్ మద్రాస్ ఇంకా దగ్గర గా ఉండే పట్నాలకు తీసుకొనిపోయి అమ్ముకోవడం. ఇసుక లేనిములంగా భూగర్భ జలాలు పెరగకపోగా వచ్చిన నీళ్లు వచ్చినట్లు కిందకు పోయి పెన్నాలో కలుస్తున్నాయి. నదీ పరివాహక ప్రాంతాల్లోని రైతులు కొందరు ధైర్యం చేసి బోర్లు వేసుకొని పంటలు తడుపుకొంటున్నారు. కొందరు రైతులు ఈ ఏటన్న గండేటికి నీళ్లు రావా! అని ఆకాశం వైపు దీనంగా చూస్తూ ఆ గండి అంజనేయ స్వామికి మొక్కుతున్నారు నీళ్లు వచ్చేలా వర్షాలు పడాలని. పాపాగ్ని నదిని గండేరు అని మా ప్రంతాల్లో పిలుస్తారు. చక్రాయపేట మండలంలోని గండి (ప్రాంతం/ ఊరు) అంజనేయ స్వామి దేవస్థానం ముందు నుండి ఈ నది ప్రవహిస్తోంది. అందుకే మా ప్రాంతాల్లో గండేరు (గండి ఏరు ) అని పిలుస్తారు.

**తుమ్మలూరు/బడ్డాయపల్లె:**

పెండ్లిమర్రి, వీరపునాయని పల్లె, కమలాపురం మండలాల సరిహద్దు గ్రామాలైన బడ్డాయపల్లె/తుమ్మలూరు దగ్గర ఒక అనకట్టలా కట్టి అక్కడినుండి కమలాపురం మండలంలోని చాలా గ్రామాలకు అప్పటికెవున్న కాల్వల ద్వారా తాగు సాగు నీరు ఇవ్వవచ్చు.లేదా ఒక చిన్న తరహా ప్రాజెక్ట్ కట్టడానికి కూడా అవకాశం ఉంది. కడపజిల్లా లో గండికోట ప్రాజెక్టు ఇప్పుడు చాలా ముఖ్యమైనది. గండికోట నుండి వామికొండ , సర్వారాయసాగర్ కు ఇప్పటికే కృష్ణా నీళ్లు వస్తున్నాయి. 2017 నుండి సర్వరాయసాగర్ లో నీళ్లను నిలువచేస్తున్నారు. సర్వరాయసాగర్ నుండి ఒక 2 కిలోమీటర్లు (ఇంకా తక్కవే) కాలవ తీసి మోపురి/పాలగిరి వంకలో కలిపితే అక్కడినుండి సంగమేశ్వర స్వామి దగ్గర పాపాగ్ని నదిలో నీళ్లు కలుస్తాయి వీటిని తుమ్మలూరు/బడ్డాయపల్లె దగ్గర ఒక పెద్ద కట్ట కట్టి నీళ్లను తుమ్మలూరు, కొండూరు, గోపారాజుపల్లె (గోరాసుపల్లె), కారపురెడ్డి పల్లెల మీదగా కొత్తసంఘటి పల్లె వరకు ఈ ప్రాంతంలోని పాపికొండల సముదాయంలో సహజసిద్ధంగా ఏర్పడిన దాదాపు 2 కిలోమీటర్లు వెడల్పు 10 నుండి 12 కిలోమీటర్లు పొడవునా కడప వెంపల్లె రోడ్డు వరకు నీళ్లను మల్లించి నిల్వ చేసుకోవచ్చు ,నా అంచనా ప్రకారం ఒక



5 టీఎంసీ లు నిలవ చేసుకోవచ్చు. ఎటువంటి గ్రామాలను కాలిచేయకుండా కొన్ని పొలాలను సేకరించాల్సిఉంటుంది. ఈ అనకట్టకు ఒక పక్కన పొడదుత్తి, వెంకటాపురం, యర్రబల్లె, కొత్తపల్లె, ఇంకోవైపున కొండూరు, తుమ్మలూరు, గోరాసుపల్లె, కారపురెడ్డి పల్లె లు ఉంటాయి. ఈ ప్రాజెక్టు ద్వారా కమలాపురం నియెజకవర్గం లోని కమలాపురం, వల్లూరు, చింతకొమ్మదిన్నె మరియు పెండ్లిమర్రి మండలాలకు తాగు, సాగు నీరు, కోప్పర్తి పారిశ్రామిక వాడకు, అలానే కడప పట్టణానికి తాగు నీళ్లు ఇవ్వవచ్చు. 1. సర్వరాయసాగర్ నుంచి మోపురి/పాలగిరి వంక 2. తుమ్మలూరు దగ్గర ఒక ఆనకట్ట 3 అలాగే 4 అలాగే 5. కొత్తగా లేదా ఉన్న కాలవుల ద్వారా కమలాపురం మండలం లోని చాలా గ్రామాలకు , చదిపిరాళ్ల చెరువుకు నీళ్లు ఇవ్వవచ్చు. 1. సర్వరాయసాగర్ మోపురి/పాలగిరి వంక 2. తుమ్మలూరు దగ్గర ఒక పెద్ద ఆనకట్ట 3. కడప నుంచి వేంపల్లె రోడ్డు 4. ఒక పెద్ద ప్రాజెక్టు లా కడితే నీళ్లు నిలవ ఉండే ప్రాంతం. 5.ఆనకట్ట దిగువన కమలాపురం మండలంలోని గ్రామాలకు తాగు సాగు నీరు కు అవకాశం ఉన్న ప్రాంతం పెండ్లిమర్రి, వల్లూరు మండలాలకు తాగు సాగు నీరు, కోప్పర్తి పారిశ్రామిక వాడకు, కడప పట్టణానికి నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. చింతకొమ్మదిన్నె మండలం లోని కొన్ని ప్రాంతాలకు నీళ్లు ఇచ్చే అవకాశం గల ప్రాంతం.


# కమలాపురం నియోజకవర్గంలో వైయస్సార్ సీపి భారీ ర్యాలీ.







**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** స్వచ్ఛందంగా పాల్గొన్న వేలాదిమంది ప్రజలు. గ్రాండ్ సక్సెస్ అయిన వైయస్సార్ సిపి ర్యాలీ. పోలీసులు నోటీసులు ఇచ్చిన వెనక్కి తగ్గని వైసిపి నాయకులు కార్యకర్తలు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కమలాపురం వైయస్సార్ సిపి ఇన్ చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ. కమలాపురం గ్రామ చావడి నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు సాగిన భారీ ర్యాలీ. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన కమలాపురం. స్వచ్ఛందంగా వేలాదిగా పాల్గొన్న ప్రజలు. ర్యాలీ అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన వైసిపి నాయకులు. పాల్గొన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు. ర్యాలీని గ్రాండ్ సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.కూటమి ప్రభుత్వానికి ప్రజా ఆరోగ్యాల పట్ల విద్య పట్ల చిత్తశుద్ధి లేదు. చంద్రబాబు అనాలోచిత నిర్ణయంతో వివాదాస్పదమైంది మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలనుకోవడం. చంద్రబాబు తన స్వార్ధ ప్రయోజనాల కోసమే ప్రైవేటు పరం. జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలని 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే.. చంద్రబాబు వచ్చాక పేద ప్రజల సంక్షేమం కన్నా కార్పొరేట్ ప్రయోజనాలే ముఖ్యమంటున్నాడు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశాడు. ఆరోగ్యశ్రీ ద్వారా అనేకమందికి వైద్యం అందించిన నాయకుడు జగన్. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీ గా మార్చిన ఘనుడు చంద్రబాబు. వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తున్న చంద్రబాబు. పేదరికంలో ఉన్న ప్రజలను ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తేవాలని ప్రాకులాడి తాప్రయ పడిన జగన్. చంద్రబాబు నిర్ణయాల వల్ల పేదవాడి ఉనికినే ప్రశాంతంగా మార్చాడు. పేదరికం నిర్మించాలన్న పేదవాడు తిరిగి బట్టకట్టి నిలవాలన్నా ఒకే ఒక్క తారక మంత్రం. కూటమి పార్టీలను పాడు కట్టడమే. ఇప్పటికైనా కూటం ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవాలి వెనక్కి తీసుకోవాలి. లక్షల కోట్ల విలువ చేసే భూములను అతి చౌకగా చంద్రబాబు విక్రయిస్తున్నాడు. చంద్రబాబు నాయుడు చేసే కార్పొరేట్ పాలన రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారు. భస్మాసురుడు ఎలా భస్మం అయ్యాడో కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురై భస్మం అవుతుందని జోస్యం చెప్పిన నరేన్ రెడ్డి.

## తోట ఆదిబాబుకి గారి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై ఘన నివాళులర్పించిన తుమ్మలపల్లి రమేష్



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు గారి మామయ్య గారు మరియు తుమ్మలపల్లి రమేష్ గారి బంధువులు అయిన తోట ఆది బాబు గారు ఇటీవల స్వర్గస్తులైనారు. ఈరోజు వారి స్వగృహంలో నిర్వహించిన వారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా తోట ఆది బాబు గారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో మాదారపు వీరబాబు, తామరాడ గోకేడ రాజా,కిర్లంపూడి మండల ఉపాధ్యక్షుడు గంధం ప్రభాకర్, పులి రంగారావు,దొరబాబు,కుంచె రాజు, అలుమిల్లి నాగు, వీరబాబు,తదితరులు పాల్గొన్నారు

## గోపాపురంలో పీఎం అవాస్ యోజన గృహాల ప్రారంభం




**బాపట్ల నవంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణఅర్బన్) పథకం కింద గోపాపురం గ్రామంలో నిర్మించిన గృహాలను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలు గృహావసరాల నుంచి బయటపడేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఈ పథకం దోహదపడుతుందని వివరించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డి.ఈ శ్రీనివాసరావు, తహసీల్దార్ సలీమా, హౌసింగ్ అధికారి, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆశీర్వాదం, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామయ్యతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కొలుములపేట శివాలయంలో భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న ఆర్యవైశ్య మహిళలు.........



**చాగలమర్రి , నవంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం కొలుములపేట గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రమైన శివాలయములో కార్తీకమాసం సందర్భంగా బుధవారం చాగలమర్రి గ్రామం నుంచి ఆర్యవైశ్య మహిళలు పాల్గొని గో పూజ కార్యక్రమం నిర్వహించి శివపార్వతులకు విశేష పూజలు జరిపించారు.శివునికి అభిషేకం చేశారు .మహిళల ఆధ్వర్యములో పార్వతి అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు.లలితా , విష్ణు సహస్రనామాలు పటించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో వైఎస్ జగన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు



**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఈరోజు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి కమ్యూనిటీ ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆర్థిక మరియు సామాజిక సమస్యలు,పేద రెడ్డి కుటుంబాల పరిస్థితి, యువతకు అవకాశాల లోపం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. అదేవిధంగా రెడ్డి కమ్యూనిటీ ఐక్యత, సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలు వంటి అంశాలపై కూడా పరస్పర చర్చ జరిగింది. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు. రెడ్డి కమ్యూనిటీ సర్వతోముఖాభివృద్ధి కోసం సొసైటీ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి తెలిపారు.

# పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.

**ఆళ్లగడ్డ నవంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్** మధ్య దళారుల చేతిలో తీవ్రంగా నష్టపోతున్న రైతులు పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధరల అమలు, పంట నష్టపరిహారం సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏడిఏ ఆఫీసు ముందు ధర్నా చేసిన రైతు సంఘం మద్దతు పలికిన ప్రజాసంఘాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామన్న ఏడిఏ పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం, సిరివెళ్ల, ఆళ్లగడ్డ, చాగలమర్రి ఉయ్యాలవాడ మండలాలలో అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని, ప్రతి మండల కేంద్రంలో మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు రైతుల వద్ద ఉన్న పంటను అంత కొనుగోలు చేసి మధ్య దళారుల వల్ల రైతాంగం నష్టపోకుండా చేయాలని కోరుతూ ఆళ్లగడ్డ ఏడిఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఏడిఏ కు వినతి పత్రం సమర్పించారు. రైతులకు మద్దతుగా ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష, సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాసులు, యువ న్యాయవాది గౌస్, మాల మహానాడు జిల్లా కార్యదర్శి చక్రవర్తి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు డాక్టర్ వెస్లీ, ఎస్డిపిఐ నాయకులు జాఫర్ , మాల మహానాడు తదితర ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామ చంద్రుడు, బీరువాల భాష మాట్లాడుతూ రైతాంగం పంటలు పండించుటకు ఎకరాకు సుమారు నలభై వేల రూపాయలు పెట్టుబడి పెట్టి, కౌలు 20 వేల రూపాయల వరకు చెల్లించి సాగు చేశారన్నారు. దిగుబడి 30 క్వింటాల వరకు వస్తుందని ఆశించి అప్పులు చేసి పెట్టుబడి పెడితే, పంట చేతికి వచ్చే దశలో తుఫాను ప్రభావంతో సగభాగం కూడా దిగుబడి రాలేదన్నారు. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరిపే కొనుగోలు కేంద్రాలు లేకపోవడం మూలంగా మధ్య దళారులకు తక్కువ ధరలకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలై రైతన్నలు ఆత్మహత్య చేసుకుంటున్న ఓట్లేసి గెలిపించుకున్న ప్రభుత్వాలకు, పాలకులకు ఏమాత్రం రైతుల సమస్యలు పట్టడం లేదన్నారు. అంత నష్టపోయిన బాధితులను గుర్తించడంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా సిరివెళ్ల మండలంలో ఒక్క రైతును కూడా గుర్తించలేక పోయారు. గత నెల రోజుల నుంచి నియోజకవర్గంలో మొక్కజొన్న రైతులు క్వింటా 1400 నుండి 1700 రూపాయలకు మాత్రమే అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వం నుండి ఇంకా అనుమతి రావడం లేదని కాలయాపన చేస్తుండడం చూస్తుంటే మధ్య దళారులకు మేలు చేసి రైతులకు మోసం చేయడమే అవుతుందన్నారు. రైతుల కల్లాల్లో, ఇళ్లలో పంట ఉన్నప్పుడు పెట్టని కొనుగోలు కేంద్రాలు, వ్యాపారుల చేతికి పంట వెళ్లిన తర్వాత కొనుగోలు కేంద్రం పెట్టడం మధ్య దళారులకు ఉపయోగపడే ప్రభుత్వంగా మారినది అన్నారు. ప్రజా ప్రతినిధులు సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఎందుకు పెట్టించడం లేదు, ముఖ్యమంత్రి మీద ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదు. ముఖ్యమంత్రి కి రైతులంటే ఎందుకు



అంత నిర్లక్ష్యం ఆలోచించాలని, వీలైనంత త్వరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతాంగం తాగిన గుణపాఠం చెపుతారని వారు హెచ్చరించారు. అనంతరం ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా రైతులందరూ సమిష్టిగా ఉండాలని, ప్రజా సంఘాలు పార్టీలన్నీ కూడా మీకు మద్దతుగా నిలుస్తామని అన్నారు. వ్యవసాయ అధికారి ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, రైతు సంఘం నాయకులతో మాట్లాడించి, వీలైనంత త్వరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేపిస్తామన్నారు. పంట నష్టంలో జరిగిన లోపాలను విచారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండలం రైతు సంఘం అధ్యక్షులు గురెడ్డి, సహాయ కార్యదర్శి భాష, ఆళ్లగడ్డ మండలం రైతు సంఘం కార్యదర్శి సుబ్బనరసయ్య, రైతు పెద్దలు ముత్తలూరు శంకర్ రెడ్డి, పాంపల్లి వెంకటసుబ్బయ్య, హుస్సేన్ భాష, మద్దిలేటి, హరి, బద్రి వెంకటనారాయణ, చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ 'ప్రజా ఉద్యమం' ర్యాలీ

*మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు నేతృత్వంలో వినతిపత్రం సమర్పణ*

**పోడూరు, నవంబర్ 12,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పోడూరు మండలం తూర్పు పాలెం క్యాంపస్ కార్యాలయము నుండి ఆచంట ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లగా ఆచంటలో అధికారులు ఎవ్వరు అందుబాటులో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అక్టోబర్ 10వ తేదీ నుండి నవంబర్ 22 వరకు నియోజకవర్గంలో 60 వేల సంతకాల సేకరణ కొనసాగుతుందని తెలిపారు. ఆచంట నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, రెవిన్యూ అధికారులకు వినతిపత్రాల సమర్పణ, ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలలో అవగాహన కల్పన జరుగుతుందని తెలిపారు. నవంబర్ నెలలో జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించనున్నామని, నవంబర్ 23న నియోజకవర్గాల్లో సేకరించిన సంతకాలను జిల్లా కేంద్రాలకు, నవంబర్ 24న జిల్లా కేంద్రాల నుండి పార్టీ కేంద్ర కార్యాలయానికి సంతకాల పత్రాలు అందజేయనున్నామని చెప్పారు. అనంతరం గవర్నర్‌కి కోటి సంతకాల పత్రాలను నివేదన రూపంలో అందజేస్తామన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరమవుతుందని, ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయని, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందని, ప్రజారోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని తెలిపారు. లక్షల కోట్ల విలువ చేసే ప్రజల ఆస్తులు ప్రైవేటుపరం అవుతాయని, ప్రైవేటు ఆసుపత్రులు ప్రజలను దోచుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ప్రజల నిధులతో నిర్మించిన సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ప్రాథమిక హక్కుపై దాడిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం పిపిపి విధానంలో 10 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విరమించాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తిచేసి ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు..వైద్య విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పిపిపి పేరుతో 10 కొత్త మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరించాలని నిర్ణయించిందని అన్నారు. దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీలలో పిపిపి విధానం లేదు. గోవా, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు దానిపై ఆలోచించినా తీవ్ర ప్రజా వ్యతిరేకతతో ఆ పద్ధతిపై వెనక్కు తగ్గాయని గుర్తుచేశారు.ప్రతి జిల్లాలోనూ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి అడుగులు వేసిందని చెప్పారు. వైయస్ జగన్ ప్రభుత్వం హయాంలోనే వాటిలో 7 మెడికల్ కాలేజీలు నిర్మాణము పూర్తి కాగా, 5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయి. మరో 10 కాలేజీల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలలో 2023-24లోనే తరగతులు మొదలయ్యాయని, 750 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. పులివెందుల, పాడేరు మెడికల్ కాలేజీల పనులు కూడా పూర్తి కాగా, నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 2024-25లో వాటిలో తరగతులు ప్రారంభం కావలసి ఉందన్నారు. ఎన్నికలు ముగిసాక పాడేరు మెడికల్ కాలేజీలో క్లాసులు ప్రారంభం కాగా, పులివెందుల మెడికల్ కాలేజీలో కూడా 50 సీట్లు ఇస్తూ జాతీయ వైద్య కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని, కాగా ఆ సీట్లు వద్దంటూ కూటమి ప్రభుత్వం ఎన్ ఎమ్ సి కి లేఖ రాసిందని అన్నారు. ఆ విధంగా



రాష్ట్రానికి చాలా అన్యాయం చేయడమే కాకుండా వైద్య విద్య అభ్యసించాలన్న పేద విద్యార్థుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని పేర్కొన్నారు. 50 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఒక్కొక్క మెడికల్ కాలేజీ ఉండగా, ఎకరం 100 రూపాయలకే వాటిని ప్రైవేటుకు దారాదత్తం చేస్తున్నారని తెలిపారు. తొలి దశలో పులివెందుల, మార్కాపురం, మదనపల్లె, ఆదోని మెడికల్ కాలేజీలు... రెండో దశలో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం కాలేజీలు అలా రెండో దశలో 10 మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరించాలని నిర్ణయించారని తెలిపారు. సిగ్నల్ ఇచ్చారని, అలా నిస్సిగ్గుగా కొత్త మెడికల్ కాలేజీలను పప్పు బెల్లానికి అమ్మేయడానికి సిద్ధమయ్యారని విమర్శించారు. ఈ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు, మెడికల్ సీట్లు కోల్పోయి విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. నిజానికి కొత్త మెడికల్ కాలేజీలు ఏ ఇబ్బంది లేకుండా కొనసాగేలా సీట్ల బత్తికి సంబంధించి నాడు సీఎం వైయస్ జగన్ ఒక విధానాన్ని ప్రకటించారని, దానిపై అప్పుడు టిడిపి నాయకులు విరుచుకుపడ్డారని గుర్తుచేశారు.మెడికల్ సీట్లు బత్తీలు, సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ఆర్ఐ కోటాకు సంబంధించి జీవోలను అధికారంలోకి రాగానే రద్దు చేసి అన్ని సీట్లు ప్రభుత్వ రంగం కన్వీనర్ కోటాలో భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పిందని అన్నారు. దానికే కట్టుబడి ఉంటే ఎన్నికలకు ముందు చెప్పినట్లుగా మొత్తం 17 కాలేజీలను అందుబాటులోకి తీసుకువచ్చి అన్ని సీట్లు కన్వీనర్ కోటాలో భర్తీ చేయాలని, ఆ మేరకు జీవోలు సవరించాలని డిమాండ్ చేశారు.ఒకే చోట మెడికల్ కాలేజీలు వస్తే ఆ ప్రాంతం వారికి మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయని, సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులోకి వస్తారని అన్నారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఏర్పడిన నర్సింగ్ కాలేజీలు వల్ల పారా మెడికల్‌తో పాటు వైద్యపరమైన శిక్షణా సంస్థలు ఏర్పడి ఆ ప్రాంతం మెడికల్ హబ్‌గా మారుతుందని చెప్పారు.తద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, మెడికల్ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. దీన్ని గట్టిగా నమ్మిన వైయస్ జగన్, 8,480 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలుపెట్టారని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి వాటిలో దాదాపు 3,000 కోట్ల రూపాయల విలువైన పనులు జరిగాయని తెలిపారు. వాటికి నాబార్డు నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయం రూపంలో, కేంద్ర ప్రభుత్వ ప్రయోజన పథకం నుంచి ఫైనాన్షియల్ టై అప్ జరిగిందని చెప్పారు. ఈ ప్రభుత్వం చెబుతున్నట్లుగా కొత్త మెడికల్ కాలేజీలకు నిధుల లోటు అన్నది పూర్తిగా అవాస్తవమని తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీల కోసం ఏటా 1,000 కోట్ల చొప్పున 5 ఏళ్ల వ్యయం చేస్తే చాలని, కానీ ప్రభుత్వం ఆ దశలో ఆలోచన చేయకుండా పిపిపి పేరుతో ప్రైవేటీకరణపై ఏకపక్ష నిర్ణయం తీసుకుందని అన్నారు.మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వల్ల వాటికి అనుబంధంగా ఉండే వాదనాస్పత్రులలో పేదలకు పూర్తి స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందవని, రోగ నిర్ధారణ, ఇన్‌పేషెంట్, మెడిసిన్‌కు చార్జీలు వేస్తారని తెలిపారు. మరోవైపు రాష్ట్రం పెద్ద సంఖ్యలో మెడికల్ సీట్లు కోల్పోతుందని, గత ఏడాది 750 ఎమ్ బి బి ఎస్ సీట్లు సమకూర్చాల్సి ఉండగా చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరిత విధానాలతో 700 సీట్లు కోల్పోయామని, 2025-26లో 1,750 సీట్లు, మొత్తం 2,450 మెడికల్ సీట్లు మన పిల్లలు కోల్పోయారని తెలిపారు.వీటన్నింటి నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు పూర్తిచేసి అన్నిటిని ప్రభుత్వమే నిర్వహించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది అని తెలిపారు.ఈ కార్యక్రమానికి నియోజవర్గ పరిశీలకులు మండల ఖండవెల్లి వాసు ఎంపీపీ కర్రి వాసిరెడ్డి సబ్బీతి సుమంగళి మండల పార్టీ కన్వీనర్లు గూడూరి దేవేంద్రుడు పిల్లినాగన్న జక్కం చెట్టిచంటి నల్లిమెల్లి బాబిరెడ్డి కోట సరోజినీ వెంకటేశ్వరరావు సుంకర సీతారాం, చింతపల్లి గురుప్రసాద్, పోతుముడి రామచంద్రావు,తవనంపూడి వీర్రెడ్డి,కొవ్వూరి చెన్నారెడ్డి, తేతలి సుధీర్ రెడ్డి, భూపతి రాజు, శ్రీనివాసరాజు, కర్రి వేణుబాబు, పెనుమత్స విశ్వనాథరాజు,గొట్టుముక్కల రమేష్,తాడిపర్తి ప్రసన్న కుమార్, గుడాల చంటి, చుట్టుగుళ్ల పూర్ణిమ,ఇల్ల లక్ష్మీ చంద్రిక,గుబ్బల వీరబ్రహ్మం, గొట్టుముక్కల సునీల్ వర్మ, కుక్కల సూరిబాబు, అంబటి సుధాకర్, బొక్క చిట్టిబాబు, సుంకర సీతారాం, జక్కం చెట్టి శ్రీరాములు,గణేశుల సుబ్బారావు, ముత్యాల నాగేశ్వరరావు, ముప్పాల వెంకటేశ్వరరావు పెచ్చేటి సత్యనారాయణ కుక్కల కిరణ్ దంపన పోయిన బాబురావు, చిన్నం రామిరెడ్డి,నల్లూరి సత్యనారాయణ, కాకి నేటి బాపిరాజు, చిటికెన బాబి, పూరిల్ల శ్రీను, తిక్కిరెడ్డి పవన్, సుంకర నాగబాబు, సాక సుబ్రమణ్యం, కుడిపూడి సుబ్రహ్మణ్యం,కలిదిండి దినేష్ రాజు, దాట్ల చంటి రాజు,సత్తి విష్ణు కుమార్ రెడ్డి, తవనంపూడి సూర్య రెడ్డి, చింతలపాటి వెంకట ప్రసాద్ వర్మ కీర్తి తాతాజీ, రావిరత్నకుమార్ గుడిమెట్ల ఎల్లారెడ్డి సత్యనారాయణ రెడ్డి, పుచ్చకాయల వెంకట్రావు, కుక్కల కిరణ్,పెచ్చేటి సత్యనారాయణ, ముప్పాల వెంకటేశ్వరరావు, కేసరపల్లి రమేష్, ఎడ్ల రామకృష్ణ,ఉపేంద్ర, మామిడి శెట్టి సుబ్రహ్మణ్యం, మానుకొండ సత్యనారాయణ గుబ్బల రామకృష్ణ,పెచ్చేటి సత్యనారాయణ,ఎర్రగుప్పుల లక్ష్మణరావు,నక్క శ్రీను, వేణు, కడలి గోపాలరావు,దంపన పోయిన బోగేష్,ఎర్రంశెట్టి బుజ్జి, కాసా శ్రీనివాస్, వాసంశెట్టి బుజ్జిబాబు,తాడి సుబ్బిరెడ్డి, సత్తి నారాయణరెడ్డి,సిర్రా సత్యనారాయణ, పలివెల శ్రీను, ఖండవెల్లి బాబురావు, గుడాల ఏసు పితాని సత్తిపండు కుడుపూడి సుబ్రహ్మణ్యం, కుసుమే రాంబాబు, నేరెళ్ల సత్యనారాయణ, పెచ్చేటి జేమ్స్,పునుకు శ్రీను జంటరి గెద్దాడ ఏకలవ్య బోసు, పాముల శ్రీను,పాల ఏడుకొండలు,పాల వెంకట నరసయ్య,కుమ్మరి నాగబాబు, సరిపెల్లి సూర్యతేజ, పుడితే భీమారావు,సరళ వెంకటేశ్వర్లు, కాసాని శ్రీనివాస్, వాసంశెట్టి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా సోవేరి సుబ్బారావు ఎన్నిక.

**అనంతగిరి మండలం. నవంబర్ 12. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** తెలుగుదేశం పార్టీ నాయకులు. అభిమానులు. ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ఎన్నిక బుధవారం నాడు జరిగింది. అల్లూరి సీతారామ రాజు జిల్లా.అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్ష ఎన్నిక అరకు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు శివరామకృష్ణ. అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. విజయనగరం జోనల్ ఆర్టీసీ చైర్మన్ సివేరి దోన్నుదొరల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అనంతగిరి ఆర్. ఆర్ వసతి గృహం వద్ద



బుధవారం నాడు ఎన్నిక నిర్వహించగా మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా సోవేరి సుబ్బారావు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు కార్యకర్తలు.అభిమానులు.నాయకుల సమక్షంలోబహిరంగంగా ప్రకటించారు. అధ్యక్ష పదవికి సుబ్బారావు. నరేంద్రపోటీ పడగా సుబ్బారావుకు 27. మంది గ్రామ కమిటీ అధ్యక్షులు.కార్యదర్శిలు మద్దతు తెలుపుగా నరేంద్రకు 19.మంది గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు మద్దతు తెలిపారు మిగతా ఇద్దరూ హాజరు కాలేదు మొత్తం 48. సభ్యులు.సభ్యుల మెజార్టీని దృష్టిలో పెట్టుకుని ఎన్నిక ప్రకటన జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి దొరకు.పార్టీపరిశీలకు శివరామకృష్ణ కు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు.అభిమానులకు ముందుగాకృతజ్ఞతలు తెలిపారు. పార్టీని అభివృద్ధి పందాలోనడిపించడమే తన మొదటి కర్తవ్యం అని పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి స్నేహపూర్వకమైన వాతావరణంలో పనిచేస్తానని ఏ ఒక్కరిని విస్మరించి పని చేయనని నూతన అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు.

## క్లూస్ టీం వాహనాలను పరిశీలించిన బాపట్ల ఎస్పీ

**బాపట్ల నవంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా క్లూస్ టీంకు కేటాయించిన వాహనాలను బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ బుధవారం పరిశీలించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో మూడు మారుతి ఎర్టిగా వాహనాలను పరిశీలించిన అనంతరం






సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర స్థలంలో సాక్ష్యాలను సేకరించడంలో క్లూస్ టీమ్ పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధునిక పరికరాలతో కూడిన ఈ వాహనాలను జిల్లాకు కేటాయించిందన్నారు. రక్తపు నమూనాలు, వేలిముద్రలు, ఫోటోలు, స్థలపు డ్రాయింగ్‌లు వంటి భౌతిక సాక్ష్యాలను వేగంగా సేకరించేందుకు వీటి సాయంతో సాంకేతిక బృందం తక్షణమే నేర స్థలానికి చేరుకునే వీలుంటుందని చెప్పారు. ఈ వాహనాలు జిల్లాలో నేరాల విచారణ సామర్థ్యాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, క్లూస్ టీమ్ ఎస్ఐ వెంకటేశ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముక్కా చంటిబాబు గారి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై ఘన నివాళులర్పించిన తుమ్మలపల్లి రమేష్

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కిర్లంపూడి గ్రామంలో ముక్కా చంటిబాబు గారు ఇటీవల స్వర్గస్తులైనారు. ఈరోజు వారి స్వగృహంలో నిర్వహించిన వారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ



ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా ముక్కా చంటిబాబు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.పరామర్శించిన వారి లో మండల ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్,ఎంపీటీసీ గోకేడ రాజా,ఎల్లపు దొరబాబు,బోండా రమణ, బోండా నందిబాబు, నాగబోయిన శివ, చిక్కాల కల్కిభగవాన్, సత్యనారాయణ, మాదారపు వీరబాబు, కుంచె రాజు, అలుమిల్లి నాగు తదితరులు పాల్గొన్నారు

## నూతన పక్కా గృహాలను ప్రారంభిస్తున్న ఆర్డీవో విశ్వనాథ్





**రుద్రవరం నవంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్** మండల కేంద్రం రుద్రవరంలో బుధవారం నూతన పక్కా గృహాలు కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన రెండు పక్క గృహాలను నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెట్, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, హౌసింగ్ డిఇ విజయ్ బాబు, ఎంఈఓ 2 లక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖరయ్య, టిడిపి నాయకులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, అల్లడి శేఖర్, కొమ్మలపాటి రాజారావు, బండల శీను, వీఆర్వో సంజీవరెడ్డి, పలువురు అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి.కొట్టి రామం నవంబర్12.** పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14నుండి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతాయని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వంగా నరసింహారావు కార్యదర్శి కె వి వి సత్యనారాయణ గ్రంథాలయ అధికారిణి వర్ధనపు శాంత కుమారి లు తెలిపారు. 14న ఉదయం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వంగా నరసింహారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభిస్తారని అనంతరం బాలల దినోత్సవం వేడుకలు సాయంత్రం 4గంటలకు నీతి కథల పోటీలు 15 న నాణముల ప్రదర్శన, సెల్ ఫోన్ల వినియోగం పై చర్చ. 16న క్విజ్ పోటీలు, అయ్యంకి వెంకట రమణ తదితర ప్రముఖుల జీవిత విశేషాల పై చర్చా గోష్టి 17న విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, కవి సమ్మేళనం. 18న వ్యాస రచన పోటీలు 19న మధ్యాహ్నం 3 గంటలకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత పై చర్చ 20న సాయంత్రం 4,గంటలకు బహుమతి ప్రధానోత్సవ సభ జరుతుందని ఈ సభలో మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఎమ్ శేఖర్ బాబు పట్టణ, మండల స్థాయి అధికారులు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొంటారని వారు తెలిపారు.

# ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.





-ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మండల కేంద్రమైన కిర్లంపూడి కాపుల వీధి రామాలయం వద్ద ఎనిమిది సంవత్సరాల క్రితం మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి చరిత్ర సృష్టించారు. విగ్రహం ఏర్పాటుచేసి 8 సంవత్సరాలు పూర్తిచేసుకుని 9 వ సంవత్సరంలోకి అడుగు పెడుతుండడంతో మాజీ మంత్రి ముద్రగడ తనయుడు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కాపుల వీధి రామాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకే కాక దేశంలో అన్ని వర్గాలకు మేలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,బీసీ, నాయకులతోపాటు ఏనుగు విధి రామాలయం కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణపై ఉవ్వెత్తున ఎగిసిన నిరసన

**శిరివెళ్ల నవంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్** కామినేనిపల్లెలో సర్పంచ్ మెరువ చిన్న నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో కందం తొక్కిన వైసీపీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయంలో భాగమైన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై శిరివెళ్ల మండలం కామినేని పల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం ఉవెత్తున ఎగిసింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆళ్లగడ్డ నియోజకవర్గ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో . జరిగిన ప్రజా ఉద్యమంలో బారి సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరువ చిన్న నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్య కళాశాలలను, వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు పీత మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చేస్తున్నదని అన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీకి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ శాసనసభ్యులు గంగుల నాని గారు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేశారని అందులో పాల్గొనడం జరిగిందని అన్నారు. మెడికల్ కళాశాలలను



ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన వెనక్కి తీసుకోవాలని, వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు చేయని విధంగా ఏకంగా 17 మెడికల్ కళాశాలలను రాష్ట్రానికి తీసుకు వచ్చారని సర్పంచ్ మెరువ చిన్న నరసింహ రెడ్డి పేర్కొన్నారు. పేదవారికి మెడికల్ విద్య అందకుండా చేయాలని కూటమి ప్రభుత్వం కక్ష గట్టారని విమర్శించారు. ఇది ప్రజల ప్రభుత్వమా లేక ప్రైవేట్ ప్రభుత్వమా అని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేరువ సుబ్బారెడ్డి, నాగేశ్వర రెడ్డి,ఈశ్వర్ చిన్న పుల్లయ్య, కమ్మ సూరి, తదితరులతో పాటు సుమారు 200 మంది వైసీపీ నేతలు కార్యకర్తలు సర్పంచ్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

# వైద్య సేవ వద్దు... అవినీతి ముద్దు

**చంద్రబాబు పాలన తీరు పై ఆగ్రహించిన వైసీపీ నేతలు**
**...నరేన్ రామానుజుల రెడ్డి సత్య సాయినాథ్ శర్మ ,రాజోలు వీరారెడ్డి**
**ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో మార్మోగిన కమలాపురం**
**వేలాదిమంది తో ర్యాలీ , ప్రభుత్వానికి లేదు జాలి.......**
**ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ పై దుమ్మెత్తిన వైసిపి నేతలు**

**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నియోజకవర్గ కేంద్రమైన కమలాపురంలో బుధవారం నాడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చేస్తున్నందుకు నిరసనగా వైసిపి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి ,వైసిపి రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ,రాజోలి వీరారెడ్డి , మండల కన్వీనర్ లు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ భారీ స్థాయిలో విజయవంతమైంది .కమలాపురం చావిడి వద్ద నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు వేలాది మంది వైసీపీ నాయకులు కార్యకర్తలతో ర్యాలీ కొనసాగింది. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక నినాదాలతో కమలాపురం పట్టణం దద్దరిల్లింది.బుధవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఎటు చూసినా వైసిపి నాయకులు కార్యకర్తలే కమలాపురం పట్టణంలో కనిపించారు. వైసిపి నాయకులు కార్యకర్తలు గుంపులు గుంపులుగా తరలి రావడంతో కమలాపురం వైసీపీ మయమైంది .కమలాపురం చావిడి వద్ద నుంచి 10:45 గంటలకు ర్యాలీ ప్రారంభమైంది.వైసిపి నిర్వహిస్తున్న ర్యాలీకి ప్రజల నుంచి విశేష సంఖ్యలో స్వచ్ఛందంగా భారీ మద్దతు లభించింది వైసిపి నాయకులు ఊహించిన దానికంటే విశేష సంఖ్యలో ప్రజలు ర్యాలీకి మద్దతు పలికారు.కమలాపురం నియోజకవర్గంలోని కమలాపురం చెన్నూరు పెండ్లిమర్రి చింతకొమ్మదిన్నె వీరపునాయన పల్లి వల్లూరు పెండ్లిమర్రి మండలాల నుంచి భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచన విధానాన్ని వెంటనే విరమించుకోవాలని కోరుతూ కమలాపురం డిప్యూటీ తహసిల్దార్ జ్యోతి కి వినతి పత్రం సమర్పించారు.అనంతరం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమలాపురం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నరేన్ రామాంజుల రెడ్డీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల వైద్య అవసరాల కోసం అప్పటి ముఖ్యమంత్రి గా ఉండిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేసారన్నారు .అయితే కూటమి ప్రభుత్వం అవినీతిమయమై ప్రభుత్వ కళాశాలను ప్రైవేటు వారికి అప్పజెప్పడం ప్రజలకు వైద్యాన్ని దూరం చేయడమేనన్నారు.ఈ ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకొనకపోతే బస్మాసుర హస్తాన్ని ప్రసాదించుకున్న వార వుతారన్నారు. వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు వైద్య విద్యను వైద్య సేవలను దూరం చేస్తున్న చంద్రబాబు దుర్మార్గపు పాలన అంతం కావాలని కోరారు .దేశంలోని 28 రాష్ట్రాలు ఎనిమిది కేంద్ర పాలిత ప్రాంతాలలో ఏ ముఖ్యమంత్రి కూడా తన ఐదు సంవత్సరాల హయాంలో 17 మెడికల్ కాలేజీలు తేలేదని ఆ



ఘనత మన రాష్ట్రానికి తెచ్చిన ఏకైక ప్రజా సేవకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు.ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై చైతన్యం ఉత్సాహం రోజురోజుకు పెరుగుతోందన్నారు.కూటమి ప్రభుత్వానికి గడ్డు రోజుల దగ్గర పడ్డాయన్నారు. ప్రభుత్వానికి ఇప్పటికయినా కనువిప్పు కలిగి ప్రైవేటీకరణ మానుకోవాలని కోరారు రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు రాజోలి వీరారెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంటే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు .చంద్రబాబు నాయుడు 17 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన సాధించని మెడికల్ కాలేజీ లను జగన్మోహన్ రెడ్డి తన ఐదు సంవత్సరాల కాలంలోనే 17 మెడికల్ కాలేజీలను తెచ్చాడన్నారు .కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లు ఉత్తమ రెడ్డి ప్రభాకర్ రెడ్డి రమణారెడ్డి చీర్ల సురేష్ యాదవ్ వీరారెడ్డి ,మండల జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు మాజీ సర్పంచులు మండల అధ్యక్షులు ఉప మండల అధ్యక్షులు భారీ స్థాయిలో వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు జిల్లా మండలాల పార్టీ నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ భారీ ర్యాలీ

**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి న్యూస్ నవంబర్ 12** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరచాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి తీవ్ర వ్యతిరేకంగా కమలాపురం నియోజకవర్గంలో వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. కమలాపురం యూత్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో వేలాదిమంది ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కమలాపురం గ్రామ చావడి నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. కూటమి ప్రభుత్వంపై నినాదాలతో కమలాపురం మార్మోగిపోయింది. అనంతరం వైయస్సార్ సీపీ నాయకులు డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,



మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పోలీసుల నోటీసులు వచ్చినప్పటికీ వెనుకడుగు వేయకుండా నాయకులు ప్రజలతో ముందుండటం విశేషం. ఈ సందర్భంగా వైయస్సార్ సీపీ ఇన్‌చార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి మాట్లాడుతూ "ఈ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు. కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం, విద్య పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదు. చంద్రబాబు నాయుడు తన

## సీనియర్ పాత్రికేయులు కొట్టి రామంకు ప్రెస్ క్లబ్ పరామర్శ రూ 7000 ఆర్ధికసాయం అందజేత



**పోడూరు,నవంబర్12,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ )** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం వేడంగి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కొట్టి రామం ఇటీవల ఇంటి వద్ద ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ఈవిషయం తెలుసుకున్న పోడూరు మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం కొట్టి రామం ను బుధవారం పరామర్శించింది. అలాగే ప్రెస్ క్లబ్ తరపున ఆయనకు రూ.7 వేల ఆర్థిక సాయం అందజేశారు. రామం కొద్దిరోజుల కిందట వేడంగి గ్రామం లో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కింద పడిపోయారు. దీంతో ఆయన తలకు తీవ్రగాయం కావడంతో కుటుంబసభ్యులు, గ్రామస్తులు ఆయనను చికిత్స నిమిత్తం హుటాహుటీన పాలకొల్లులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ వైద్యులు సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం రామం ను విజయవాడ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకున్న అనంతరం నాలుగు రోజుల కిందట ఆయన స్వగ్రామానికి విచ్చేశారు. పోడూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మానుకొండ అంజిబాబు, గౌరవ అధ్యక్షులు బి చిట్టిబాబు, సీనియర్ పాత్రికేయులు కుడిపూడి నరసింహారావు, కాకర వెంకటేశ్వరరావు, పి వసంత్ , టి శేఖర్, జి.విజయకుమార్ లు రామం ను ఆయన నివాసంలో కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్న రామం అత్యంత త్వరగా పూర్తి స్థాయిలో కోలుకుని సీనియర్ పాత్రికేయునిగా వార్తల సేకరణలో మరింత చురుగ్గా సేవలు అందించాలని పోడూరు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు అంతా ఆకాంక్షించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి...

**ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్**



**రుద్రవరం నవంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్ అన్నారు. బుధవారం ఆలమూరు గ్రామపంచాయతీకి మంజూరైన నూతన ట్రాక్టర్ ను సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో స్వచ్ఛ భారత్ పథకం కింద మంజూరైన కొత్త ట్రాక్టర్ తో ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజు తడి చెత్త పొడి చెత్త ను పారిశుద్ధ కార్మికులు సేకరిస్తారన్నారు. ఈ చెత్తను గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రంలో నిల్వ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా బుట్ట లో నింపి పారిశుద్ధ్య కార్మికులు కాలనీకి వచ్చిన సమయంలో ట్రాక్టర్లో వేయాలన్నారు. ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాములేటి, నాయకులు పాణ్యం నాగేష్, జయరాముడు, పత్తి బ్రహ్మయ్య, బాచేపల్లి వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణ, రహీం, మాజీ ఎంపీటీసీ ఖాదర్ హుస్సేన్, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రప్ప పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం .......



**చాగలమర్రి , నవంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమర్రి మండలంలోని చిన్న వంగలి గ్రామంలో పెద్దవంగలి మరియు చిన్న వంగలి గ్రామ రైతులతో కలిసి స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ గారు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఇటీవల వర్షాల నేపథ్యంలో పంటలలో నీటి నిల్వ ఉండడం వలన నేలలో ఉండే సూక్ష్మ జీవులు వాటి ద్వారా మొక్కకు కావలిసిన పోషకాలు అందకపోవడం వలన నత్రజని, పొటాష్, జింక్, ఇనుము వంటి సూక్ష్మ పోషకాలు అందకపోవడం వల్ల పంటలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. కనుక రైతులు తడి ఆరిన తర్వాత పొటాషియం నైట్రేట్ మరియు ఫార్ములా 4 వంటి సూక్ష్మ పోషకాలు మిశ్రమం ను పిచికారి చేసుకోవడం వలన మొక్కకు అవసరమైన పోషకాలు అందించి మంచి దిగుబడి సాధించవచ్చును. అదే విధంగా అధిక తేమ వలన వేరు కుళ్ళు, బూడిద తెగులు, ఆకు మచ్చ వంటి తెగుళ్ళ బారిన పడకుండా అజాక్సిస్ట్రోబిన్ ం డైఫెన్కొనజోల్ 1 మీ.లీ లేదా కార్బెండజిం ం మాంకోజెబ్ 1.5 నుండి 2 గ్రా. లీ నీటిలో కలిపి పిచికారి చేసుకున్నట్లయితే మంచి ఫలితం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ.



**శిరివెళ్ల నవంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో గల శివాలయంలో నవంబర్ 16వ తేదీన జరగబోయే హిందూ సమ్మేళనం కు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు, స్థానిక గ్రామ హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు మాట్లాడుతూ "హిందూ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం హిందూ ఐకమత్యాన్ని బలపరచడం, సనాతన సంస్కృతి పరిరక్షణ, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం నింపడం" అని వివరించారు. తదుపరి, సమ్మేళనం విజయవంతం కావడానికి గ్రామంలోని ప్రతి హిందూ బంధువు చురుకైన పాత్ర పోషించాలని, కమిటీల వారీగా బాధ్యతలు స్వీకరించి, పరస్పర సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రజల అంగీకారంతో సమావేశం సఫలమైంది. అనంతరం హిందూ సమ్మేళనం కరపత్రాన్ని ఘనంగా ఆవిష్కరించారు.

# మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రిలో కిడ్నీ ముఠా దారుణం

> ౦ హత్యాకాండపై ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి కిడ్నీ ముఠాను కఠినంగా శిక్షించాలి
> మానవ దేహాన్ని వ్యాపార వస్తువుగా మార్చే వైద్య ముఠాలకు వ్యతిరేకంగా పోరాడుదాం
> ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




**అన్నమయ్య జిల్లా నవంబర్ 12 ప్రజా జ్యోతి** మదనపల్లి పట్టణంలో ఉన్న ప్రైవేటు గ్లోబల్ ఆస్పత్రిలో విశాఖపట్నం కు చెందిన మహిళా కిడ్నీని అక్రమంగా తీసి, ఆమెను హత్యచేసిన ఘటన మానవత్వాన్ని తుంచివేసిన క్రూర హత్యాకాండను ఏఐటీయూసీ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నామని కిడ్నీ ముఠాను కఠినంగా శిక్షించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ఆస్పత్రి కిడ్నీ వ్యాపార కేంద్రంగా మారడం అరాచక వైద్య వ్యవస్థకు చిహ్నం అన్నారు. ఈ దారుణానికి పాల్పడిన డాక్టర్లు, ఆస్పత్రి యాజమాన్యం, కిడ్నీ ముఠా దుండగులు అందరినీ వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్షలు విధించాలని కోరారు. ఏఐటీయూసీ ఈ సంఘటనను ఘోర నేరం, హత్యగా పరిగణిస్తూ, ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా దర్యాప్తు జరిపి, ఆస్పత్రి లైసెన్సును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తోందన్నారు. ఇలాంటి ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజలపై లాభం కోసం హత్యలు చేసే స్థాయికి దిగజారడం ఆరోగ్యరంగం పతనానికి స్పష్టమైన నిదర్శనం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ ఆస్పత్రులపై తక్షణ సోదాలు, అవయవ మార్పిడి కేంద్రాలపై కఠిన పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే ఇలాంటి ఆస్పత్రులను ప్రజలే శిక్షించక తప్పదన్నారు. మానవ దేహాన్ని వ్యాపార వస్తువుగా మార్చే వైద్య ముఠాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ప్రజా ఉద్యమాన్ని చేపడతామన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా,గజపతి,చిన్నప్ప,మౌళాళి, తదితరులు పాల్గొన్నారు

# ప్రత్తిపాడులో పీఎంఎవై గృహ ప్రవేశాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ






లబ్ధిదారులకు తాళాలు,గృహ మంజూరు పత్రాలు అందచేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

**కాకినాడ జిల్లా నవంబర్ 12(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన నాయకులు మేడిశెట్టి బాబి చేతుల మీదుగా గృహ ప్రవేశాల వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు తాళాలు మరియు నూతన గృహ నిర్మాణం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 964 మంది లబ్ధిదారుల ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని, వారందరికీ తాళాలు అందచేయడం జరిగిందన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీలో 269 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని ,వాటి నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు .పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎమ్మార్వో సూర్యప్రభ,ఎంపీడీఓ కుమార్ బాబు, హౌసింగ్ డిఈ సువర్ణ రాజు,రాష్ట్ర ఖాదీ,చిన్న పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,నాయకులు యాళ్ల జగదీశ్, యర్రాబత్తుల గోవిందునాయుడు,మంతెన వెంకటరమణ,ఇళ్ల అప్పారావు, కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్,చెక్కపల్లి నవీన్ తదితరులు ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఉప సర్పంచ్ అనకాపల్లి







– దేవాలయ రంగుల నిమిత్తం తన వంతు సహాయంగా రూ. 50 వేలు అందజేత

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలో పైడితల్లి అమ్మవారి ఆలయానికి వెళ్ళే రహదారి సమీపంలో వెలసియున్న హరిహర సుతుడు ఆపద్బాంధవుడు అయినటువంటి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి రంగులు వేసేందుకు శ్రీ ధర్మ శాస్త్ర ఆలయ కమిటీ సభ్యులు పూనుకున్నారు. ఈ నేపధ్యంలో తన వంతు సహాయంగా అనకాపల్లి గోవింద్ రూ. 50 వేలు అందజేశారు. ఈయనతో పాటు అనకాపల్లి సిమ్మినాయుడు రూ. 10 వేలు అందజేశారు. ఆలయానికి రంగులు వేసేందుకు సుమారుగా 5 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని ,దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని శ్రీ ధర్మ శాస్త్ర ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించిన అనకాపల్లి గోవింద్ ,సిమ్మినాయుడు కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయానికి రంగులు వేసేందుకు ఎవరైనా సహాయం అందజేయాలని అనుకున్న వారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని పేర్కొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ మైదుకూరు నగరంలో భారీ నిరసన ర్యాలీ.

చంద్రబాబు వంచనపై వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో కదం తొక్కిన యువత

వంచకుడు ఎవరో.. నాయకుడు ఎవరో ఏడాదిలోనే ప్రజలకి స్పష్టంగా అర్థమైపోయింది – మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్వతంత్ర భారతదేశంలో కనీ వినీ ఎరుగని విధంగా 17 మెడికల్ కాలేజీలను సాధించి జాతికి అంకితం చేసిన నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయానికి తూట్లు పొడుస్తూ వాటిని తమ బినామీలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని ఖండిస్తూ, మైదుకూరు నియోజకవర్గం లో వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి నేతృత్వంలో విద్యార్థులు, యువత, వైయస్ఆర్ సీపీ నాయకులు, మహిళలు రోడ్డెక్కారు. మైదుకూరు పట్టణంలో ని అంకాలమ్మ గుడి దగ్గర నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. గతంలో ప్రభుత్వ రంగ సంస్థలను తన కోటరీకి ధారాదత్తం చేసిన చంద్రబాబు ప్రస్తుతం ఆంధ్ర యువతకు ఆశాదీపమైన మెడికల్ కాలేజీలను తన స్వప్రయోజనాలకోసం తన మిత్రులకు, బినామీలకు ధారాదత్తం చేయాలని చూస్తున్నాడని నిప్పులు చెరిగారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం నిర్ణయానికి స్వస్తి పలికి ప్రభుత్వం నిర్మించకుంటే వైయస్ఆర్ సీపీ నేతృత్వంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రఘురామిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సలహాదారు తిరుపాల్ రెడ్డి, పట్టణ,మండల కన్వీనర్ లు,ఎంపీపీ లు జడ్పీటీసీ లు ,ఎంపీటీసీ లు,సర్పంచ్ లు రాష్ట్రస్థాయి నాయకులు, మండల జోన్ అధ్యక్షులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, జిల్లా మరియు అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైయస్ఆర్ సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## కమలాపురం టీడీపీ మండల, క్లస్టర్స్ యూనిట్ కమిటీ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం.



**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నియోజకవర్గం లోని ఆరు మండలాల, నాయకులు, ఎస్సీ ఎస్టీ , సెల్ మండల అధ్యక్షులు, భూత్ కన్వీనర్స్, యూనిట్ కమిటీ, ఐటీడీపి నాయకులు, స్థానిక కమలాపురం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో ఘనంగా ప్రమాణ స్వీకార తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి, ఏమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చేపించారు. కార్య కర్తలే పార్టీ కి వెన్ను లాంటి వారని, ప్రతి గ్రామం లో జరుగుతున్న అభివృద్ధిని, నాయకులు కార్యకర్తలు కలసి ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియ చేయండని, ఇటు పార్టీ కి మాకోసం కష్ట పడుతున్న అందరికి పేరు పేరు నా కృతజ్ఞతలు తెలిపిన నరసింహా రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి.

## ఈ నెల 14 నుండి 20 వరకు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు.



**నవంబర్ 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** నగరంలోని రేబాల వారి వీధిలో ఉన్నటువంటి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ వారోత్సవాల సందర్భంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, మహిళా సాధికారతపై చర్చా గోష్టి తదితర కార్యక్రమాలతోపాటు విద్యార్థినీ విద్యార్థులకు వివిధ విజ్ఞానదాయక పోటీలు నిర్వహిస్తు న్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా తో కలసి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

## పేదవాడి సొంతింటి కల సాకరమవుతున్న చారిత్రాత్మక రోజు ఇది.



**నవంబర్ 12 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**– ప్రతి ఒక్కరికి సొంతిళ్ళు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది.– చంద్రబాబు దూరదృష్టి వల్ల కేవలం 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేశాం.– గత వైసీపీ ప్రభుత్వం పేదల కళలకు తాళం వేసింది. కూటమి ప్రభుత్వం తాళం తెరిచి గౌరవంగా ఇల్లు ఇస్తుంది.– ఇల్లు కాదు ఊళ్లే నిర్మిస్తామని చెప్పి మాట తప్పిన ఘన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది.– 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వటం కూటమి ప్రభుత్వ లక్ష్యం.– షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.నేడు పేదవాడి సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజని, ప్రతి ఒక్కరికి సొంతిళ్ళు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ కొనియాడారు. 3 లక్షల గృహప్రవేశాలు మహా కార్యక్రమాన్ని ఆయన స్వాగతిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు దురదృష్టి వల్ల కేవలం 16 నెలల్లోని 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు తాళాలు అందిస్తున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసి పేదలకు అందించనున్నామని తెలిపారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు రెండు సెంట్లు భూమిని ఇచ్చి చంద్రబాబు పేదల పెన్నిధిగా నిలిస్తే, దాన్ని సెంటు భూమికి కుదించి పేదల ద్రోహిగా జగన్ రెడ్డి నిలిచిపోయారు. ఇల్లు కాదు ఊళ్లే నిర్మిస్తామని చెప్పి మాట తప్పిన ఘన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది అని ఎద్దేవా చేశారు. పేదవాడికి సెంటు భూమి ఇచ్చుతాను మాత్రం విలాసవంతమైన ప్యాలెస్ లో సేద తీరుతున్నాడని అన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేసారు అని అన్నారు. రెండవ దశ పనులు ప్రారంభించి ఐదు లక్షల ఇల్లు నిర్మించి భవిష్యత్తు గృహ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం బాటలు వేసిందని తెలిపారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వటం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం మల్కాం , తండ్యాం గ్రామాలలో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ,ఆత్మ పథకం కింద రైతులకు అధిక దిగుబడులు సాధించడానికి మేలైన యాజమాన్య పథకాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరిలో వరి రకాలు , కలుపు యాజమాన్యం సమగ్ర సస్య రక్షణ ,నీటి యాజమాన్యం ,దోమ పోటీ నివారణ చర్యలు గురించి వివరించారు. వీటితో పాటు మొక్కజొన్న పంట పై యాజమాన్య పద్ధతులు , పెసర , మినుములు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆమదాలవలస శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ , జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రేణుక సాయి , ఏ. ఓ పొందూరు మొజ్జాడ శ్రీనివాస బాబు , తండ్యం సర్పంచ్ ప్రతినిధి కిలారి భాస్కర రావు , మల్కాం సర్పంచ్ జాడ శ్రీనివాస రావు , వి. ఏ. ఏ వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రకృతి కి పట్టుకొమ్మ జీవామృతం





తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని రాంపల్లి గ్రామం యందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాలు నాయుడు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ద్రవ జీవామృతం గురించి రైతులకు జీవామృతం మొక్కలకు నత్రజనిని అందిస్తుంది అంటే యూరియా లాగా పని చేస్తుంది. ఆవు పేడ, గోమూత్రం, నాణ్యత గల బెల్లం, పుట్ట మట్టి మరియు పప్పులతో కలిపి తయారు చేయబడినది. జింకు, జిప్సం, నత్రజని, ఫోటాష్ మరియు భాస్వరము కూడా దీని ద్వారా లభిస్తాయి. జీవామృతాన్ని మూతలు తీసి పెట్టుకోండి. ఆక్సిజన్ అందుతుంది. ఇది మొక్కల వ్యవస్థలో పెరుగుదలను ప్రోత్సహించడం వలన మొక్కలు ఏపుగా పెరగటానికి ఉపయోగపడుతుంది .మరియు రోగనిరోధక శక్తినిపెంచుతుంది. రోగనిరోధక శక్తి పెరగటం వల్ల మొక్కలు చీడ పేడలను తట్టుకుంటాయి.తద్వారా మంచి దిగుబడిని ఇస్తుంది కావలసిన పదార్థాలు మరియు ద్రవ జీవామృతం తయారు చేసే విధానాన్ని గ్రామ రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే భూమాత రక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులు వాడుతున్న రసాయనిక ఎరువుల దుష్పరిణామాలు భూమి పై ఎలా చూపిస్తుంది అని రైతులకు తెలియజేసి భూమి యొక్క స్వభావాన్ని కాపాడుకోవడానికి అందరూ కూడా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపేలా రైతులకు వివరించడం జరిగినది. అలాగే ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించడం మరియు ఏ టి ఎస్ మోడల్ లో సంవత్సరం పొడవునా ఎలాంటి ఆదాయం కలుగుతుంది అని రైతులకు తెలియజేయడం జరిగినది.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బద్వేలులో భారీ నిరసన ర్యాలీ




**బద్వేల్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యను పేదలకు అందుబాటులోకి తీసుకురావాలనే మహత్తర లక్ష్యంతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఒకే కాలంలో ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించిన నాటి ప్రజా నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆశయాలను తుంగలో తొక్కే ప్రయత్నం జరుగుతోందని బద్వేలు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల కలల కాలేజీలను ప్రైవేటు వ్యక్తుల బినామీలకు అప్పగించి పీపీపీ విధానంలో ధారాదత్తం చేయాలనే కుట్ర చేస్తున్నదని ఆరోపిస్తూ ప్రజా ఉద్యమ రూపంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బద్వేలు వైయస్ఆర్ సీపీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారి నేతృత్వంలో విద్యార్థులు, యువత, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బద్వేలు టౌన్ ఎన్జీవో కాలనీలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మార్వో ఉదయ్ భాస్కర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ సీపీ బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ు జగన్ గారు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు కూడా వైద్య విద్యను చదవాలనే దృక్పథంతో ఈ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. ఈ నిర్ణయాలు ప్రజా ప్రయోజనాల కోసం తీసుకున్నవే, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఈ కళాశాలలను తమ వ్యాపార మిత్రులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజల భవిష్యత్తుపై దాడి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న గ్రంధాలయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి



**బద్వేల్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అన్ని రకాల గ్రంధాలయ పోస్టులను వెంటనే భర్తీ చేసి రెండు లక్షలమంది నిరుద్యోగులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని డీవైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని హెచ్చరించారు. బుధవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ముఖ్య నాయకుల తో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... ఖాళీగా ఉన్న లైబ్రరీయన్ పోస్టులు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో డిజిటల్ లైబ్రరీలను అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. గ్రంథాలయలకు సోంత భవనలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీ పరిధిలో కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగుల సంఖ్య రెండు లక్షలకు చేరుకుందన్నారు వారికి నోటిఫికేషన్ ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న లైబ్రరీ సెస్ ను జమ చేయాలని, పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్లో ప్రజల నుంచి వసూలు చేసే పన్నులో నేరుగా గ్రంథాలయ సంస్థల ఖాతలోకి వచ్చే విధంగా సాఫ్ట్ వేర్ ను తయారు చేయాలని కోరారు. గతంలో మాదిరిగా హై స్కూల్లో లైబ్రరీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గతంలో ఏపీపీఎస్సీ దగ్గర నిలిచిపోయిన జూనియర్, డిగ్రీ కళాశాల లైబ్రరీయన్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూత పడిన లైబ్రరీలను పునరుద్ధరించి, పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త లైబ్రరీలను ఏర్పాటు చేయాలని కోరారు. మూడు దశాబ్దాల కాలంగా రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున వయోపరిమితి 47కు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రంధాలయల్లో అన్ని రకాల పోస్టులను గ్రంధాలయ విద్య అభ్యసించిన వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠకులకు అనుకూలంగా ఉండే విధంగా గ్రంథాలయాల పనివేళలు మార్పు చేయాలని కోరారు. ఉద్యోగుల జీతాలు 010 పద్దు ద్వారా ఇవ్వాలని కోరారు. గురుకుల పాఠశాల, పాలిటెక్నిక్, మెడికల్ కాలేజీల్లో లైబ్రరీ లో ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో గ్రంధాలయాల అభివృద్ధి కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి లైబ్రరీయన్ పోస్టులు భర్తీ చేసేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. గ్రంధాలయాలకు బడ్జెట్లో నిధులు కేటాయించి ఖర్చు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, రూరల్ కార్యదర్శి ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు యువరాజ్, సహాయ కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అరకు సీఐ. అనంతగిరి ఎస్సై.పోలీస్ సిబ్బందికి అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు.అభిమానులు కృతజ్ఞతలు.



**అనంతగిరి మండలం. నవంబర్ 16. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ఎన్నికఅయినప్పటికీ ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుగాను అనంతగిరి మండల పోలీస్ సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకొని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం అమోఘం. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ఎన్నిక బుధవారం నాడు పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ముందస్తు సమాచారం తెలియడంతో అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు అనంతగిరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధకనబరిచి ఎన్నిక ప్రాంత ఆవరణలో స్పెషల్ పార్టీ. స్థానిక పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్టీ ఎన్నిక అయినప్పటికీ పార్టీలో ఉన్న వర్గ బేధాలను గొడవలను దృష్టిలో పెట్టుకొని ఎస్సై శ్రీనివాస్ తగిన చర్యలుతీసుకోవడం ఎన్నికలు సజావుగా జరిగేటట్లు సహకరించడం చాలా అభినంద నీయమని పార్టీ నాయకులు. కార్యకర్తలు. అభిమానులు సీఐ. ఎస్సై పోలీస్ సిబ్బందికి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఒకవేళ ఎన్నిక ప్రాంతంలో పోలీస్ బందోబస్తు అనేది లేకపోతే ఎన్నిక నిర్వహిస్తున్న సమయంలో రెండు వర్గాల మధ్య గొడవలు జరిగే అవకాశం ఉండేది. చాలారోజులు తర్వాత అధ్యక్ష ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది దీని కారణం అనంతగిరి పోలీస్ ఎస్.ఐ శ్రీనివాస్ కి అభినందనలు కృతజ్ఞతలు మరోసారి తెలిపారు.

## ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే



**నవంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని కలిసి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,నిధుల కేటాయింపు తదితర అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. చిత్రంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి.

## మసీదు నిర్మాణానికి 40,000/-ను అందజేస్తున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి



**ఆళ్లగడ్డ నవంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో పి . నాగిరెడ్డి పల్లె గ్రామంలోని మసీదు నిర్మాణానికి 40,000/- రూపాయలు గ్రామ నాయకులు అంబటి మహేశ్వర రెడ్డి, శంకర్ రెడ్డి, అంబటి చంద్రా రెడ్డి,పి నారాయణ రెడ్డీ, సమక్షంలో మసీదు కమిటీ సభ్యులకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి అందజేయడం జరిగింది.

## చింతకొమ్మదిన్నెలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి, నవంబర్ 12 న్యూస్:** చింతకొమ్మదిన్నె మండల శాఖా గ్రంథాలయంలో నవంబర్ 14 నుండి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి వారోత్సవాలను ఘనంగా ప్రారంభించనున్నారు. గ్రంథాలయాధికారి ఇబ్రహీం మాట్లాడుతూ, వారోత్సవాల సందర్భంగా ప్రతి రోజు వివిధ సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. నవంబర్ 15న పుస్తక ప్రదర్శన, 16న విద్యార్థుల ప్రసంగ పోటీలు, 17న 6వ మరియు 7వ తరగతి విద్యార్థుల కోసం చిత్రలేఖన పోటీలు, 18న 8వ నుండి 10వ తరగతి విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు జరుగనున్నాయని చెప్పారు. అలాగే నవంబర్ 19న మహిళా దినోత్సవాన్ని ప్రత్యేకంగా జరపనున్నారు. నవంబర్ 20న వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలంలోని విద్యార్థినీ విద్యార్థులు ఈ గ్రంథాలయ వారోత్సవాల్లో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని గ్రంథాలయాధికారి ఇబ్రహీం పిలుపునిచ్చారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయుడికి రాష్ట్ర స్థాయి జీవన సాఫల్య పురస్కారం



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి, నవంబర్ 12 న్యూస్.** ప్రతి ఏటా నవంబర్ 11న జరుపుకునే మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఉర్దూ భాషా అభివృద్ధికి విశేష సేవలు అందించిన వారికి ప్రదానం చేసే ప్రతిష్టాత్మక జీవన సాఫల్య పురస్కారం ఈ ఏడాది చింతకొమ్మదిన్నె మండలం మూలవంకలోని జిల్లా పరిషత్ హైస్కూల్ (ఉర్దూ) ఉపాధ్యాయుడు జనాబ్ మహమ్మద్ మునీమ్ అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఘనమైన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ గారు మహమ్మద్ మునీమ్ గారికి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల మండలంలోని ఉపాధ్యాయులు, అధికారులు మహమ్మద్ మునీమ్ గారిని హృదయపూర్వకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి గౌరవం మన జిల్లాకు, ముఖ్యంగా చింతకొమ్మదిన్నె మండలానికి రావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి అవార్డులు అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపి నాయకుల నిరసన కార్యక్రమం



**ఆళ్లగడ్డ నవంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్** వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆళ్ళగడ్డ పట్టణంలోని ఎల్ ఎం . కాంపౌండ్ పరిధిలో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి నిర్వహించిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్పీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# రోజుకు మూడు గంటలే నిద్రపోతున్న ది ప్యారడైజ్ టీమ్.. వారి కష్టాన్ని చూసి ఫ్యాన్స్ ఫిదా



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి రా రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాతో బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌లో నాని చెప్పిన పంచ్ డైలాగులు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. సాధారణంగా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా పేరున్న నాని ఇలాంటి మాస్ యాక్షన్ రోల్‌లో కనిపించడం అభిమానుల్లోనే కాకుండా ఇండస్ట్రీ వర్గాల్లోనూ ఆసక్తిని పెంచింది. చిత్రబృందం 2026 మార్చి 26న 'ది ప్యారడైజ్'ను గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తోంది. అయితే, ఇటీవల షెడ్యూల్ ఆలస్యం, కార్మికుల సమ్మె వంటి కారణాలతో షూటింగ్ కొంత మందగించింది. అయినప్పటికీ డెడ్‌లైన్‌ను అందుకోవడానికి యూనిట్ నిద్రహారాలు మానేసి తీవ్రంగా కష్టపడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులోని ముచ్చింతల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు చిత్రీకరిస్తున్నారు. సెట్లో నాని, శ్రీకాంత్ ఓదెలతో పాటు మొత్తం టీమ్ రోజుకు కేవలం మూడు గంటలే నిద్రపోతూ, మిగతా సమయాన్ని షూటింగ్‌కి కేటాయిస్తున్నారని సమాచారం. ఈ డెడికేషన్ చూసిన సినీ అభిమానులు "డెడ్‌లైన్ కోసం ఇంతలా కష్టపడుతున్నారా?" అని ఆశ్చర్యపోతున్నారు. సోషల్ మీడియాలో నాని పట్ల ప్రశంసల వర్షం కురుస్తోంది. ఓటీటీ రైట్స్ విషయానికి వస్తే షూటింగ్ పూర్తికాకముందే భారీ రేటుకు అమ్ముడైన ప్రాజెక్ట్ ఇదేనని ఇండస్ట్రీ టాక్. ఒక ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ ముందుగానే భారీ మొత్తాన్ని చెల్లించి రిలీజ్ షెడ్యూల్ కూడా ఫిక్స్ చేసిందట. 'ది ప్యారడైజ్' గ్లింప్స్‌లో నాని పవర్‌ఫుల్ డైలాగులు, అదిరిపోయే బీజీఎం, స్టైలిష్ ప్రెజెంటేషన్ సినిమాపై హైప్‌ను మరింత పెంచాయి. ఇక ఈ సినిమాలో విలన్ పాత్రలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నటిస్తున్నారు. చాలా రోజుల తర్వాత విలన్ రోల్‌లో కనిపించబోతున్న ఆయన ప్రెజెన్స్ సినిమా రేంజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. గతంలో 'బుజ్జిగాడు', 'కన్నప్ప' చిత్రాల్లో కీలక పాత్రలు చేసిన మోహన్ బాబు, ఇప్పుడు నానితో తలపడబోతున్నారు. ఈ పాత్ర కోసం ఆయన ప్రత్యేక శిక్షణ తీసుకుని ఫిట్‌గా మారినట్లు తెలుస్తోంది.




# సుమ తనయుడి కొత్త సినిమా.. 'మౌగ్లీ' టీజర్ విడుదల

టాలీవుడ్ స్టార్ యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మౌగ్లీ 2025' ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ విన్నర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సినిమాలో రోషన్ సరసన సాక్షి సాగర్ మదోల్కర్ నటిస్తున్నారు. వైవా హర్ష ముఖ్య పాత్రలో కనిపించనున్నాడు. కాలా భైరవ సంగీతం అందిస్తున్నాడు.

## మా మూవీలో విలన్ ఎవరో ఊహించలేరు: అల్లరి నరేశ్



"నేనిప్పటివరకు చాలా జానర్స్ చేశాను. కానీ '12ఏ రైల్వే కాలనీ' లాంటి థ్రిల్లర్స్ చేయలేదు. ఈ సినిమా చూసి రెండు మూడు చోట్ల జర్క్ అవుతారు. మా మూవీలో విలన్ ఎవరు? అని ఊహించలేరు" అని 'అల్లరి' నరేశ్ చెప్పారు. 'పొలిమేర, ?పొలిమేర 2' చిత్రాల ఫేమ్ డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందించి, షో రన్నర్‌గా వ్యవహరించారు. నాని కాసరగడ్డ దర్శకత్వంలో 'అల్లరి' నరేశ్, కామాక్షి భాస్కర్ల జోడీగా నటించారు. పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న రిలీజ్ కానుంది. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ%-% "నవంబర్ 21 తర్వాత నాని అనే నా పేరు గట్టిగా వినిపిస్తుందని బలంగా నమ్ముతున్నాను" అని చెప్పారు. "ఈ సినిమా తర్వాత నన్ను ఆరాధన అని పిలుస్తారనే నమ్మకం ఉంది" అన్నారు కామాక్షి. "సస్పెన్స్ థ్రిల్లర్స్‌ని ఎంజాయ్ చేసేవారికి మా సినిమా ఓ మంచి ట్రీట్" అని అనిల్ విశ్వనాథ్ చెప్పారు.

# నా వల్ల కాదన్నా వినలేదు..



గత కొద్ది రోజుల నుంచి సినిమాల్లో బూతు కంటెంట్ మరీ ఎక్కువైపోతుంది. హీరో, హీరోయిన్ల మధ్య ఇంటిమేట్ సీన్స్ ఉండటం వల్ల ఫ్యామిలీ చిత్రాలు తగ్గిపోయాయి. అలాగే చాలామంది కుటుంబంతో కలిసి చూసేందుకు ఇబ్బంది పడుతున్నారు. అలాగే అలాంటి సీన్స్ చేయడానికి మాకూడా ఇబ్బందిగానే ఉందంటూ ఓ నటి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె మరెవరో కాదు మంగళవారం, తండేల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న దివ్య పిళ్లై. ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఎన్నో సినిమాల్లో గ్లామర్ రోల్స్‌లో నటించి ప్రశంసలు, విమర్శలు పొందింది. తాజాగా, ఇంటర్వ్యూలో పాల్గొన్న దివ్య తన తొలి సినిమాపై షాకింగ్ కామెంట్స్ చేసింది."నేను 'కళాపురుష్' అనే మలయాళం సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్‌లో నటించా. దర్శకుడు ఈ సీన్ గురించి వివరించిప్పుడు ఒప్పుకోలేదు. చుట్టూ జనం ఉండగా.. కెమెరాలలో రికార్డ్ అవుతుండగా నా వల్ల కాదని చెప్పేశాను. కోపం, బాధ ఇలా ఏ ఎమోషన్ అయినా చేస్తాను కానీ ఇంటిమేట్ సీన్స్‌లో చేయడం నా వల్ల కాదని చెప్పాను. అయినా వినలేదు.. డైరెక్టర్ చెప్పింది చేయాలని అన్నారు. కానీ ఆ తర్వాత నేను కూడా ఆలోచించా.. ఇలాంటి సీన్స్‌లో చేస్తే ప్రజలు నా గురించి, నా వ్యక్తిత్వం గురించి ఏమనుకుంటారో అనుకున్నా. కానీ టొవినో థామస్ కోసం షూటింగ్ పూర్తి చేశా. 80 కేజీల బరువు ఉన్న నటుడు నాపై పడుకుని ఉన్నప్పుడు కెమెరా పొజిషన్‌కు తగినట్లుగా ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వాలి. కెమెరా ఉన్నంతసేపు అతడి కింద నలిగిపోవాల్సిందే. ఆ సమయంలో ముద్దును కూడా ఎంజాయ్ చేయలేం. లిప్‌లాక్, ఇంటిమేట్ సీన్స్‌లో నటించేటప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా ఆ ఫీలింగ్ ఫేస్‌లో చూపించకూడదు. సహ నటుడు ఏం చేసినా కట్ చెప్పే వరకు భరిస్తూ ఉండాల్సిందే" అని చెప్పుకొచ్చింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ గురించి తెలుసుకున్న వారంతా ఆశ్చర్యపోతున్నారు.

## భావోద్వేగాలు.. జీవిత సత్యాలు



విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన మూవీ 'రోలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో, హీరోయిన్లుగా నటించారు. తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ప్రీ రిలీజ్ కార్యకమాన్ని నిర్వహించింది. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా మాట్లాడుతూ, 'ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మా సినిమాపై ప్రశంసలు కురిపించారు. రియలిస్టిక్ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో సినిమాను అద్భుతంగా చేశారని అభినందించడం మా చిత్ర యూనిట్‌కు కొత్త ఎనర్జీ వచ్చింది. మ్యూజిక్ పై కూడా ఆయన ప్రశంసలు కురిపించారు. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ లాంచ్ చేసిన మా సినిమాలోని పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'ఖుషి' డైరెక్టర్ శివ నిర్వాణ మా సినిమా టీమ్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రేక్షకులకు ఈ సినిమా కంటెంట్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని భరోసా ఇచ్చారు. హీరో నాగార్జున పల్లా అథ్లెటిక్స్‌లో నేషనల్ గోల్డ్ మెడలిస్ట్. యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకుల్ని కచ్చితంగా అలరిస్తాడు' అని తెలిపారు. 'నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఇదే టీంతో మరో ప్రాజెక్టు చేయడానికి సిద్ధమవ్వడం చాలా సంతోషంగా ఉంది' అని హీరో నాగార్జున పల్లా చెప్పారు. నిర్మాత సౌమ్య చాందిని పల్లా మాట్లాడుతూ, 'ఇదొక రియలిస్టిక్ విలేజ్ డ్రామా. భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైంది. సినిమా బాగా వచ్చింది' అని అన్నారు.

## 'మాయాబజార్', 'పాతాళ భైరవి' కెమెరానే 'కాంతా' కోసం వాడాం: దగ్గుబాటి రానా



దుల్కర్ సల్మాన్, సముద్రఖని, దగ్గుబాటి రానా, భాగ్యశ్రీ భోర్సే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం కాంతా. ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. నటుడు రానా దగ్గుబాటి. కాంతా సినిమా రెట్రో స్టైల్లో వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా సాంకేతిక అంశాలపై మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిన పాత క్లాసిక్ సినిమాలకు ఉపయోగించిన కెమెరానే 'కాంతా' చిత్రీకరణకు వాడినట్లు రానా తెలిపారు. 'కాంతా' కోసం ఉపయోగించిన కెమెరాకు గొప్ప చరిత్ర ఉంది. అది కేవలం పాత కెమెరా కాదు, తెలుగు సినిమా గర్వించదగిన క్లాసిక్స్ అయిన 'మాయాబజార్', 'పాతాళ భైరవి' వంటి గొప్ప చిత్రాల చిత్రీకరణకు ఉపయోగించిన మిచెల్ కెమెరా. ఈ కెమెరానే కాంతా కోసం వాడాం అంటూ రానా చెప్పుకోచ్చాడు. అంతేగాకుండా ఈ సినిమాలో వాడిన ప్రతి కారు కూడా దుల్కర్ చాలా దగ్గరుండి సెలెక్ట్ చేశాడు. కొత్త కారు తీసుకువస్తే.. ఆ ఇయర్‌లో ఆ మోడల్ విడుదల కాలేదంటూ వాదించేవాడంటూ రానా తెలిపాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com